









# ఘనంగా 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు



అదిలాబాద్ జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగా యి. సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రభుత్వ కార్యాల యాలు వివిధ పార్టీల, సంఘా ల కార్యాలయాలు వద్ద త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. సోమవారం ఉదయం 77వ గ ణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా జా తీయ పతాకాన్ని ఆవిష్కరిం చి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా దేశభక్తి ఉట్టిపడేలా జరిగిన ఈ వేడుకలకు జిల్లా ప్రజలు, అధి కారులు, విద్యార్థులు పెద్ద ఎ త్తున హాజరయ్యారు. అనంత రం కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దే శించి ప్రసంగించారు. జిల్లా అ భివృద్ధి, సంక్షేమ పథకాల అ మలులో జిల్లా యంత్రాంగం సాధించిన ప్రగతిని ఆయన త న సందేశంలో వివరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభు త్వ శాఖల పనితీరును, సాధిం చిన విజయాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన శకటాల ప్రద ర్శన ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం పాఠ శాల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గేయాలు, సాంస్కృతిక నృత్య రూపకాలు అలరించా యి.








# యువత క్రీడల్లో రాణించాలి: జువ్వాజీ అనిల్ గౌడ్

**చెలిమల కొలంగూడలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం**

**హనుమాన్ ఆలయ పనుల పర్యవేక్షణ**



**తిర్యాణి, జనవరి 26 (ప్రజా జ్యోతి):** యువత చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ, ముఖ్యంగా క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిర్యాణి మండలంలోని చెలిమల కొలంగూడ గ్రామంలో 'కొలం కమిటీ' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించారు. అనంతరం అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ పనులను ఆయన పర్యవేక్షించారు. పనులు జరుగుతున్న తీరును గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అనిల్ గౌడ్‌ను, ఇతర ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి మరియు మేధాశక్తి పెంపుదలకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు క్రీడలు ఒక చక్కని వేదికని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కోరుతూ, క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, పెరుమాండ్ల వెంకటేశం గౌడ్, బుద్దె విజయ్, వెడ్మ శంకర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొక్కనపల్లి సాయికిరణ్, సర్పంచులు మడావి రాజేష్, జుమ్మిడి కిష్టయ్య, నైతం మంగు, ఏదుల సుమలత, తుంరం మాన్కు, టేకం సురేష్, ఉప సర్పంచ్ కొదురుపాక పవన్, అంకత్ శ్రావణ్, ఆత్రం భీమ్ పటేల్, టేకం గంగారం, పూసం రాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరంతరం చట్టబద్ధంగా, నిబద్ధతతో, ధైర్యంగా, క్రమశిక్షణతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

- **పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**
- **కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవం**



**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** నిరంతరం చట్టబద్ధంగా, నిబద్ధతతో, ధైర్యంగా, క్రమశిక్షణతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ జాతీయ జెండాను ఆవిష్కరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈదసందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసులు నిరంతరం చట్టాన్ని గౌరవిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు.భారత రాజ్యాంగం ద్వారా దేశ పౌరులకు సమానత్వం,స్వేచ్ఛ, న్యాయం వంటి మౌలిక విలువలు లభించాయని తెలిపారు.ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని , చట్టాలను గౌరవిస్తూ, సామాజిక బాధ్యతతో ప్రతి పౌరుడు మెలగాలని సూచించారు. మన రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో నేడు మనం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు.ప్రతి భారతీయుడి హృదయంలో గణతంత్ర దినోత్సవం ఒక ప్రత్యేకమైన దినమని అన్నారు. ఎందరో త్యాగధనుల త్యాగఫలితమే గణతంత్ర దినోత్సవమని,వారి ప్రాణత్యాగాల వల్లనే మనం ఈరోజు స్వేచ్ఛగా జీవిస్తున్నామని తెలిపారు.అలాంటి మహనీయులను ఎప్పటికీ స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పోలీసు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి సీపీ గారు స్వహస్తాలతో ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఏసీపీ స్పెషల్ బ్రాంచ్ నాగేంద్రగౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, వివిధ ఇన్స్పెక్టర్లు,ఏఓ శ్రీనివాస్,సీఐలు, ఆర్ఐలు,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు,వివిధ వింగ్స్ సిబ్బంది,సీపీఓ సిబ్బంది,సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ సిబ్బంది , స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ& హరిత విద్యాలయ రేటింగ్ లో జిల్లా స్థాయి గుర్తింపు సాధించిన స్లేట్ స్కూల్.

**జన్నారం,జనవరి26(ప్రజాజ్యోతి):** భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ& హరిత విద్యాలయా రేటింగ్ 2025- 26 కార్యక్రమంలో జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ ఎక్సెలెన్స్ పాఠశాల జిల్లా స్థాయి గుర్తింపుతో పాటు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించి సోమవారం రోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి యాదయ్య చేతుల మీదుగా స్లేట్ పాఠశాలల డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి ప్రశంసా పత్రం అందుకున్నారు.



# మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**జన్నారం,జనవరి26(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో సోమవారం రోజున 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి ఎమ్మార్వో రామ్మోహన్, పోలీస్ స్టేషన్లో ఎస్సై గొల్లపల్లి అనూష, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్, అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్‌డిఓ రామ్మోహన్, ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పొనకల్ గ్రామపంచాయతీలో సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు చిలువేరు నరసయ్య, పొనకల్ రైతు వేదికలో మల్యాల త్రిసంధ్య, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాజారాం రెడ్డి, బిజెపి ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు జక్కు భూమేష్, వర్తక సంఘ భవనంలో అధ్యక్షుడు వొజ్జల వామన్ లతో పాటు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో, పాఠశాలలో,కుల సంఘాల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలు కావస్తుందని, రాజ్యాంగానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# పెరికపల్లిలో కాంగ్రెస్ సర్పంచ్‌ల ఘన సన్మానం

**బుద్దే విజయ్-సునీత దంపతుల ఆధ్వర్యంలో అభినందన సభ**

**తిర్యాని జనవరి 26 (ప్రజా జ్యోతి) :** మండలంలోని పెరికపల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య పండుగ వాతావరణం నెలకొంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులైన సర్పంచ్‌లను,ప్రజాప్రతినిధులను జిల్లా నేతల సమక్షంలో బుద్దే విజయ్ – సునీత దంపతులు తమ నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకకు జిల్లా కాంగ్రెస్ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్, మండల అధ్యక్షులు చిత్తారి సాగర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గెలిచిన సర్పంచ్‌లకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన నాయకులను, ప్రతినిధులను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుద్దే విజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేది ఒక రాజకీయ విభాగం మాత్రమే కాదు, అదొక బలమైన కుటుంబం అని వ్యాఖ్యానించారు. కార్యకర్తల కష్టానికి ఫలితమే ఈ విజయం అని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల్ అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొక్కనపల్లి సాయికిరణ్, పెరుమళ్ళ వెంకటేశం గౌడ్ బొల్లం శంకర్, వెడ్మ శంకర్, సర్పంచులు మడవి రాజేష్ జుమ్మిడి కిష్టయ్య నైతం మంగు, తుమ్రం మాన్కు ఏదుల సుమలత ఉపసర్పంచ్ కుదురుపాక పవన్ చుంచు చంద్రమౌళి అంకతి వెంకటేశం, బుద్ధ చిన్నయ్య, శేఖర్, శ్రీహరి, చిన్నయ్య, కార్తికేయ కార్యకర్తలు పాల్గొన్నారు.



# విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మనసులు గెలవాలి:ఎస్పీ

- జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీసుల గౌరవ వందనం స్వీకరణ
- జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బంది కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా:ఎస్పీ
- రాజ్యాంగ విలువలు, ఆశయాలకు లోబడి బాధ్యతయుత పౌరులుగా జీవించాలి- జిల్లా ఎస్పీ

**ఆసిఫాబాద్, జనవరి 26 (ప్రజాజ్యోతి):** 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ నితికా పంత్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అధికారుల సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగప్రాయంగా వదిలిన ఫలితంగా మనకు సమకూర్చిన భారతదేశానికి ఒక రాజ్యాంగాన్ని రూపొందించిన అమూల్యరచనకు రోజే ఈ గణతంత్ర దినోత్సవం అని తెలిపి,ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.రాజ్యాంగ విలువలు, ఆశయాలకు లోబడి మనం బాధ్యతయుత పౌరులుగా జీవించాలి అని అన్నారు.ఎలాంటి భేదాభిప్రాయాలు లేని భారత నవ సమాజం కోసం రాజ్యాంగం రచించబడిందని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయాలని, ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మన భారత రాజ్యాంగానికి సార్థకత అని అన్నారు. మన



విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మనసులు గెలవాలని సూచించారు. అనంతరం పోలీస్ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 44 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాగజనగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, ఇన్స్పెక్టర్లు సతీష్,బాలాజీ వర ప్రసాద్, రమేష్, సంజయ్, కుమార స్వామి, సత్యనారాయణ, ప్రేమ్ కుమార్, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, సి.సి కిరణ్, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ పునాదిని నిర్మించిన దార్శనిక నాయకులకు నివాళులర్పించాల్సిన సమయం ఇది

**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** దేశ పునాదిని నిర్మించిన ద దార్శనిక నాయకులకు నివాళులర్పించాల్సిన సమయం ఇదని ఎస్టిపిపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి ఎచ్.చిరంజీవి అన్నారు. ఎస్టిపిపి లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్టిపిపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి ఎచ్ .చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, 77 వ భారత గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఈరోజు మనకు ఎంతో గర్వకారణమైన రోజని, మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్ వంటి మన స్వాతంత్ర్య సమరయోధులకు అలాగే మన దేశ పునాదిని నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి దార్శనిక నాయకులకు నివాళులర్పించాల్సిన సమయం ఇదని అన్నారు. దాదాపు మూడు సంవత్సరాల చర్చల తరువాత రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26 న రాజ్యాంగాన్ని ఆమోదించిందని, ఆరోజు అంటే 2015 నుంచి నవంబర్ 26 ని సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవం)గా జరుపుకుంటున్నామన్నారు. భారత రాజ్యాంగం సార్వభౌమ, సోషలిస్ట్, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాన్ని స్థాపించింది. ప్రాథమిక హక్కులు (సమానత్వం స్వేచ్ఛ వంటివి), స్వతంత్ర న్యాయ వ్యవస్థ, స్వేచ్ఛ ఎన్నికలు, అధికారాల విభజన ద్వారా ప్రజాస్వామ్యాన్ని పొందుపరిచిందని, పౌరుల భాగస్వామ్యం, న్యాయం, స్వేచ్ఛ మరియు సోదర భావాన్ని నిర్ధారిస్తుంది. వైవిధ్యభరితమైన దేశంలో పాలనకు మార్గనిర్దేశం చేస్తూ హక్కులను కాపాడుతుందని తెలిపారు. మన నాయకుల నుంచి అలాగే మన స్వంత కృషి పై ఆధారపడి పని చేసే స్ఫూర్తి నుండి ప్రేరణ పొందుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోనే ఉత్తమ ఉద్యోగులుగా అవంచ సంతోష్ కుమార్ (సీనియర్ అసిస్టెంట్) బర్ల తిరుపతి (వార్డ్ అసిస్టెంట్) లను పుష్పగుచ్ఛాలతో శాలువాతో సత్కరించారు. అలాగే ఉత్తమ అధికారిగా ఎం. మదన్



మోహన్, జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) (పర్చేస్)ను, ఉత్తమ సింగరేణియన్ గా కల్లూరి శశిధర్ (సీనియర్ అసిస్టెంట్) ను కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగిన సెంట్రల్ ఫంక్షన్ లో సత్కరించారు. అదేవిధంగావిజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో జరిగిన వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి పొందినమహమ్మద్ రుమాన్ (సీనియర్ అసిస్టెంట్) రెండవ బహుమతి పొందిన మొహమ్మద్ నిసారుద్దీన్ (సీనియర్ అసిస్టెంట్)లకు కూడా ఈ గణతంత్ర వేడుకలలో బహుమతి ప్రదానం చేశారు. అంతేకాకుండా కోలిండియా స్థాయిలో కర్ణాటక సంగీతంలో బంగారు పతకం సాధించిన శ్రీమతి బండి శ్రీనిధిని, వేణు గానంలో కాంస్య పతకాన్ని సాధించిన బండి రవీంద్ర కుమార్ స్వామిని పుష్ప గుచ్ఛాలతో, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి ఈ.డి. సిహెచ్ చిరంజీవి, ఎస్టిపిపి నరసింహారావు, ఏఐటియుసి పిట్ సెక్రెటరీసత్యనారాయణ, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ పంతుల, సిఐఎస్ఎఫ్ కమాండెంట్ చంచల్ సర్కార్ , అఖిల్ కపూర్ , ప్లాంట్ హెడ్ పవర్మెక్, ఏజీఎం (ఫైనాన్స్ ) సి హెచ్ మురళీధర్ , ఏజీఎం (సోలార్) ఎస్ శ్రీనివాస్ , డిజిఎం (పర్సనల్) కిరణ్ బాబు , పాత్రికేయ ప్రతినిధులు , ఇతర అధికారులు, పి.ఇ.ఎస్, బిహెచ్ఇఎల్ అధికారులు, వివిధ ఏజెన్సీల అధికారులు, ఉద్యోగులు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు .



# స్వతంత్ర సమరయోధుల త్యాగాలు స్మరించుకోవాలి: డా.రూప్నర్ రమేష్

**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 26 ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బీసీ జేఏసీ చైర్మన్ డా.రూప్నర్ రమేష్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని జనకపూర్ కీర్తి క్లినిక్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో డా.రూప్నర్ రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్యాం నాయక్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గాజుల జక్కయ్య హాజరయ్యారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆర్ఎంపీపీఎంపీ వైద్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ డా.రూప్నర్ రమేష్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వతంత్ర సమరయోధులు, త్యాగమూర్తులు, రాజ్యాంగ నిర్మాతలను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి త్యాగాలను భావితరాలకు చాటి చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వివిధ రాజకీయ పార్టీ నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాల నాయకులు, ఆర్ఎంపీపీఎంపీ వైద్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# బహుమతులు సాధించిన స్కై జిమ్ బాడీ బిల్డర్లు






**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఆదిలాబాద్ జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నిర్వహణలో వెంకీస్ క్లాసిక్ టు జూనియర్, సీనియర్, మాస్టర్స్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో బెల్లంపల్లి స్కై జిమ్ కు చెందిన పలువురు విజేతలుగా నిలిచారు. ఆదివారం రాత్రి మంచిర్యాల జిల్లా నస్పూర్ సి. ఈ. ఆర్ క్లబ్ వద్ద జరిగిన మిస్టర్ సిసిసి, మిస్టర్ మంచిర్యాల్, మెన్స్, జూనియర్ బాడీ బిల్డింగ్,మాస్టర్ బాడీ బిల్డింగ్, మెన్స్ సీనియర్ బాడీ బిల్డింగ్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఈ పోటీలలో బెల్లంపల్లి స్కై జిమ్ కు చెందిన జి. లక్ష్మణ్ 75 కిలోల విభాగంలో, జె. మొగిలి 80 కిలోల విభాగంలో, డి. ప్రశాంత్ 85 కిలోల విభాగంలో ప్రథమ స్థానాలు పొందారు. పి. కృష్ణ స్వామి మాస్టర్స్ విభాగంలో ప్రథమ స్థానం, 55 కిలోల విభాగంలో తృతీయ స్థానం సంపాదించాడు. ఎం. రోహిత్ 60 కిలోల విభాగంలో మూడవ స్థానం, జూనియర్స్ పోటీలలో నాలుగవ స్థానం సంపాదించాడు. మీర్జా హుమాయున్ జూనియర్స్ విభాగంలో ఐదవ స్థానం, ఎం. మహేష్ 50 కిలోల విభాగంలో 5వ స్థానం, కె నగేష్ మాస్టర్స్ విభాగంలో ఐదవ స్థానం పొందినట్లు స్కై జిమ్ నిర్వాహకులు పి.సదానందం బాలకృష్ణ చంద్రశేఖర్ తెలిపారు. బాడీ బిల్డింగ్ పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులను పలువురు సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించింది

- ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలి
- రాష్ట్ర కార్మిక, గనులు, ఉపాధి శాఖామంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని , ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనులు, ఉపాధి శాఖామంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ,రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు, యువత, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా కొనసాగాయి.

# నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మినప్పుడు మాత్రమే ఈ పోటీ మార్కెట్లో నిలబడతాము

- సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భాస్కర్
- సింగరేణిలో ఘనంగా జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** మనం నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మినప్పుడు మాత్రమే ఈ పోటీ మార్కెట్లో నిలబడతామని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భాస్కర్ స్పష్టం చేశారు. సింగరేణి వ్యాప్తంగా హైదరాబాద్ కార్పొరేట్లో, అదే విధంగా కొత్తగూడెం ముఖ్య కార్యాలయంలో, అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డి. కృష్ణ భాస్కర్, ఐఏఎస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎస్&పిసి సిబ్బంది స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథి సింగరేణి ఛైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్, ఐఏఎస్ పతాక ఆవిష్కరణ చేశారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్ (పి అండ్ పి) కే.వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధిలోని అన్ని డిపార్ట్మెంట్స్, సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో జాతీయ జెండా ను ఆవిష్కరించారు. నంతరం సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది మరియు కొత్తగూడెం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ బృందాలు గౌరవ కవాతు వందనం (మార్చ్ ఫాస్ట్) చేశారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులకు కార్మికులకు అధికారులకు సూపర్వైజర్ సిబ్బందికి పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు స్థానికప్రజలకు పాత్రికేయులకు సాహృద యపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని సిఎండి తెలిపారు. వీటిలో మన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కూడా ఒకటని తెలిపారు. 1990 దశకం లో సింగరేణి తీవ్ర నష్టాలతో రెండు సార్లు బిఐఎఫ్ఆర్ వరకు



నివేదించినప్పటికీ కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాలు సమిష్టిగా పనిచేసే ఈ సంస్థను దక్కించుకున్నారని , ఇప్పటివరకు మన దేశంలోనే ఒక అగ్రగామి సంస్థగా వెలుగుతూ వచ్చామని, అయితే నేడు మనం ప్రభుత్వ సంస్థల తో పాటు ప్రైవేట్ సంస్థల్లో కూడా బొగ్గు మార్కెట్లో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొని ఉన్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మారిన ప్రభుత్వ విధానాల ప్రకారం మనం కూడా పోటీ మార్కెట్లో నిలవడం కోసం అత్యుత్తమ పనితీరు నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, ఇప్పటివరకు బొగ్గు రంగంలో ప్రభుత్వ సంస్థలతో ఆధిపత్యంగా ఉన్నదే కానీ ఇకపై ఆ పరిస్థితి ఉండకపోవడం లేదన్నారు. కంపెనీకి భవిష్యత్తు ఉంటుందని తెలుసుకోవాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు పనిచేయాలని వినియోగ దారుల విశ్వాసం పొంది ముందుకు పోవాలని కోరుతున్నానని ఈ సందర్భంగా మరోసారి అందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తూ ముగిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న (ఐఆర్టీఎస్). ఈ సందర్భంగా రాజ్యాంగ విలువలు, పౌరుల కర్తవ్యాలు మరియు ప్రజాస్వామ్య బాధ్యతలపై స్ఫూర్తిదాయక సందేశాన్ని ఇచ్చారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ప్లానింగ్) కె వెంకటేశ్వర్లు, హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి సీ అండ్ ఎండి రిపబ్లిక్ డే సందర్భంగా ఇచ్చిన సందేశాన్ని ఆయన వివరించారు.





# విద్యార్థులు దేశ భక్తి కలిగి ఉండాలి

- టీఎస్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ

**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** విద్యార్థులు దేశ భక్తి కలిగి ఉండాలని ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ తెలిపారు. మంచిర్యాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనూష,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థినిలు వివిధ రకాల పిరమిడ్స్ ఆకారాలలో జెండాకు అభివాదం చేశారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు దేశ భక్తి కలిగి ఉండాలని, ప్రభుత్వం యువతకు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొంటు, నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. అదేవిధంగా అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని, మీరు ఎదుగుతూ దేశ ఎదుగుదలకు తోడ్పడాలని, ప్రపంచంలో భారతదేశాన్ని ఉన్నతంగా నిలపాలని సందేశాన్ని ఇచ్చారు. కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ కే.సరిత, యూనిట్1,యూనిట్2 కోఆర్డినేటర్స్ రజిత,ప్రభావతి మొదలైన ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు. విద్యార్థినిలు ప్రదర్శించిన వివిధ రకాల పిర మిడ్స్ ఆకారాలలో ,అలాగే అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్న అధ్యాపకురాలు డాక్టర్ గోళ్ళ అనూష

**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మంచిర్యాలకు చెందిన డాక్టర్ గోళ్ళ అనూష కామర్స్ అధ్యాపకురాలు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగ శర్మ, సహోద్యుగులు డాక్టర్ జి. అనూష కు అభినందనలు తెలిపారు .



# మంచిర్యాల మాధవసేవ సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు స్వయము ఉపాధి కోసం శిక్షణ

**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** మాధవసేవ సమితి చారిటబుల్ ట్రస్ట్ మంచిర్యాల ఆధ్వర్యంలో మహిళలకు స్వయము ఉపాధి కోసం సోమవారం మెహందీ, సారీ డ్రాపింగ్ నేర్పుటకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ కీర్తి, ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ బద్రి నారాయణ, డాక్టర్ సంతోష్, డాక్టర్ అవినాష్, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ పాత విక్రమ్, డాక్టర్ శ్రీనివాస్, ట్రస్టకార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి బాపూజీ, చందా కిరణ్ కుమార్, పెంట శ్రీనివాస్, సేవికా సమితి సభ్యులు పొన్నవేని లక్ష్మీ, చందా వింధ్యా, మేఘన, శిక్షకులు పాల్గొన్నారు. మాధవ సేవ సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వరయం లో గణతంత్ర వేడుకలు.. మాధవ సేవ సమితి చారిటబుల్ ట్రస్ట్ మంచిర్యాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్



బద్రి నారాయణ జెండా ఆవిష్కరణ చేయగా, ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీదేవి లు పాల్గొన్నారు. ట్రస్ట్ కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి రేవల్లి బాపూజీ, సభ్యులు పెంట శ్రీనివాస్, చందా కిరణ్ కుమార్, జిల్లా కార్యవాహ కృష్ణ భాస్కర్, నగర కార్యవాహ నరసయ్య, స్వయం సేవకులు పాల్గొన్నారు.



## చింతమానేపల్లి మండలం మండలంపరిషత్ ప్రాథమిక పాఠశాల లో మరుగుదొడ్లు మంజూరు

**చింతలమానేపల్లి:జనవరి 26,(ప్రజాజ్యోతి). ప్రతినిధి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లిమండలకేంద్రంలోని మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాల లోఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యాబోధన కొనసాగుతుందని, విద్యార్థులు 44ఉన్నారని, ఉపాధ్యాయులు ముగ్గురు న్నారని, మరుగుదొడ్లు లేక చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ అధికారికి, స్థానిక నాయకులకు చెప్పిన పట్టించుకోవడం లేదని,గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎంపీడీఓ కు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మరుగుదొడ్లు మంజూరు చేయాలని ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేశారు. ఎంపిడిఓ సానుకూలంగా స్పందించి వెంటనే మంజూరుకై ఉన్నత అధికారులకు నివేదిక పంపించి మరుగుదొడ్లు మంజూరు కై పరిష్కారం చేస్తానని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృత్షతలు తెలిపారు.

# దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలి

**క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి:పురుషోత్తం**

**ఆసిఫాబాద్, జనవరి 26 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం అర్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.దేశ స్వాతంత్ర్య విలువలు, రాజ్యాంగ ప్రాముఖ్యతపై పలువురు కొనియాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి పౌరుడి బాధ్యత ఎంతో కీలకమని గ్రామానికి చెందిన పురుషోత్తం పేర్కొన్నారు. ఉపాధ్యాయులు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కుల, మత, లింగ వర్గ వివక్ష లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను కల్పిస్తూ, ప్రతి పౌరుడు దేశసేవకు పాటు పడలన్నారు.దేశాభివృద్ధికి పాటుపడేలా బాధ్యతలను కలిగి ఉండాలనేలా రూపొందించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే గణతంత్ర దినోత్సవం అన్నారు. నేడు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. దీంతో మండల కేంద్రంలో, గ్రామాల్లో గణతంత్ర వేడుక పండుగ ఉత్సాహం నెలకొంది. పాఠశాలల్లో చిన్నారులు నృత్యాలతో అబ్బురపరిచే విధంగా ఆకట్టుకున్నారు.ఆటపాటలతో సందడి ఏర్పడింది. మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.



రాజ్యాంగ నిర్మాతల త్యాగాలను స్మరించుకున్నారు. జాతీయ జెండాను ఎగురవేసి, అమరవీరులకు నివాళులర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి పలువురు ప్రసంగించారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని తెలిపారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గురువులు,తదితరులు పౌరులు ఆకాంక్షించారు. భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.



## 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసి

**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా హాజరయ్యారు . ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయం నరసయ్య భవన్ ఆవరణలో బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా జెండాను ఆవిష్కరించి మిఠాయిలను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, అధికార ప్రతినిధి గండి సతీష్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శులు మోతె లచ్చన్న, గునిగంటి నర్సింగరావు, సందీప్, మహిళా ప్రతినిధి సరోజా, నాయకులు జిపి రావు, భోగ మధునయ్య, అజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం మనకు అందించిన హక్కులు, బాధ్యతలను గుర్తుచేసుకోవాలి

**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** భారత రాజ్యాంగం మనకు అందించిన హక్కులు, బాధ్యతలను గురు చేసుకుంటూ దేశ అభివృద్ధి కోసం ప్రతి కార్మికుడు, ప్రతి పౌరుడు నిబద్ధతతో పనిచేయాలని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, ఐక్యతను ప్రతిబింబించే మహత్తర దినమని అన్నారు. ఐఎన్టీయూసీ యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు, భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం శ్రీరాంపూర్ ఏరియా యూనియన్ కార్యాలయంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏరియా ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, సెంటర్ వైస్ ప్రెసిడెంట్ల ల ఆధ్వర్యంలో నిర్వహించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని యూనియన్ ఆల్ ఇండియా కౌన్సిల్ మెంబర్ సిహెచ్. భీమ్రావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్స్, గరిగే స్వామి, కలవేనా శ్యామ్, పేరం రమేశ్, పి. తిరుపతి రాజు, డిప్యూటీ జనరల్ లిల్లి.శ్రీనివాస్, వెంకన్న, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి బాపు, రావుల అనిల్ సెక్రటరీతో పాటు యూనియన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు సెల్యూట్ చేసి దేశభక్తిని చాటుకున్నారు. జాతీయ గీతాలాపనతో పాటు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా ముగిసింది.



## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం

**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి



కొక్కిరాల సురేఖ గార్ల ఆదేశాల మేరకు 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గం లోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత జాతీయ పతాకాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**ఆసిఫాబాద్, జనవరి 26 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. ఎమ్మెల్యే కోవాలక్ష్మి నాయకత్వంపై నమ్మకంతో,ఆమె చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు,మహిళా కార్యకర్తలు చేరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆసిఫాబాద్ పట్టణంలోని ఒకటవ వార్డుకి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఇప్ప నాగరాజు ఆధ్వర్యంలో సుమారు అందజా వంద మందికి పైగా కార్యకర్తలు పార్టీలో చేరారని తెలిపారు. జన్కపూర్ మరియు ఎస్సి కాలనీకి చెందిన ముఖ్య నాయకులు, కుల సంఘ పెద్దలు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారని పేర్కొన్నారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, గుండి



సర్పంచ్ జాబరి రవీందర్, బీఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, పొన్నాల నారాయణ, దూదల అశోక్, గంధం శ్రీను, నిస్సార్, భీమేష్, భీమయ్య రాజయ్య, సుధాకర్, అశోక్, పందిర్ల సాలమ్మ, చంద్రకళ, చిన్నక్క మురళి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగ విలువలు,సమానత్వం, స్వేచ్ఛ

### 77వ గణతంత్ర దినోత్సవంలో అరిగెల

**ఆసిఫాబాద్, జనవరి 26 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో మువ్వన్నెల జెండా ఎగురవేసిన జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం అరిగెల.ఈ సందర్భంగా ఆసిఫాబాద్ మాజీ ఎంపీపీ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగెల మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతు.. ముందుగా అందరికి 77వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ గణతంత్ర దినోత్సవం జనవరి 26 భారతదేశంలో అత్యంత ముఖ్యమైన జాతీయ దినోత్సవం, దీనిని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి, దేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజు ఇది. ఈ రోజున ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జాతీయ జెండా ఎగురవేసి, సైనిక పరేడ్ నిర్వహిస్తారు. రాజ్యాంగ 1949 నవంబరు 26న రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించినా, 1930లో కాంగ్రెస్ ప్రకటించిన 'పూర్ణ స్వరాజ్' దినోత్సవాన్ని గుర్తు చేసుకోవడానికి జనవరి 26న అమలు చేశారన్నారు. 1930 జనవరి 26న లాహోర్ వేదికగా జవహర్‌లాల్ నెహ్రూ



ఆధ్వర్యంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం మొదటిసారి ప్రతిజ్ఞ చేశారన్నారు. ఈ రోజున భారతదేశం బ్రిటీష్ పాలన నుండి పరిపాలనాపరంగా పూర్తి స్వతంత్ర, ప్రజాస్వామ్య రాజ్యంగా దేశవ్యాప్తంగా పాఠశాలలు, కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, ఢిల్లీలో సైనిక ప్రదర్శనలు జరుగుతాయన్నారు. గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగ విలువలు, సమానత్వం, స్వేచ్ఛను గుర్తుచేస్తుందని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో కొట్నాక విజయ్,విశాల్ ఖండ్రే,సెర్ల మురళి,కోవ విజయ్,కొలిపాక కిరణ్, గోలేం తిరుపతి, మౌనిక,కోట గొల్లయ్య, మెరుగు శంకర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిర్యాణిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**తిర్యాణి జనవరి 26 (ప్రజా జ్యోతి) :** మండలంలో సోమవారం రోజున 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఆయా రాజకీయ పార్టీ, కార్యాలయంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేముల మల్లేష్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వెంకటేష్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారి వినయ్ రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించగా,బిఆర్ఎస్ పార్టీ జాతీయ పతాకాన్ని, ఆ పార్టీ మండల అధ్యక్షులు జగదీష్, కాంగ్రెస్ పార్టీ జెండాను ఆ పార్టీ యువజన అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, బిజెపి పార్టీ జెండాను ఆ పార్టీ మండల అధ్యక్షులు సారా రమేష్ గౌడ్, గౌడ సంఘం జెండాను మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్పీఎస్ మల్యాల అశోక్, రజక సంఘం బూచి సంతోష్, పెరిక సంఘం చుంచు శ్రీనివాస్, సిపిఐ పార్టీ జెండాను రంగు లచ్చ గౌడ్, ఆటో యూనియన్ లింగమూర్తి గౌడ్, లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. విద్యార్థుల ర్యాలీలు, దేశభక్తి గీతాలు, దేశభక్తి నినాదాలతో మండల ప్రజలు పులకరించారు.



# మంచిర్యాల శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల శ్రీ చైతన్య పాఠశాల లక్ష్మీనగర్ బ్రాంచ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల ఏజీఎం అరవింద్‌రెడ్డి, ఇంచార్జీలు శ్యామ్, అనగమాత సమన్వయంతో ప్రిన్సిపాల్ అయూబ్ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుక గురించి మాట్లాడారు. సందర్భంగా విద్యార్థులు మూడు రంగుల దుస్తులతో నృత్యం చేశారు. అబ్బాయిలు పిరమిడ్లు ప్రదర్శించారు. నేడు జరిగిన అన్ని కార్యక్రమాలకు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# మంచిర్యాల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మంచిర్యాల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పాల్గొని పలుచోట్ల జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వారి నివాసం ఎల్ ఐ సి కాలనీవద్ద జాతీయ జెండా పతాక ఆవిష్కరణ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అజయ్ స్పోర్ట్స్ దగ్గర (మార్కెట్ ఏరియా), వాటర్ ట్యాంక్ దగ్గర, మంచిర్యాల మున్సిపాలిటీ ఆఫీస్ వెనక, మంచిర్యాల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండా పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ నాయకులూ పాల్గొన్నారు. అలాగే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత మంచిర్యాలలో కూడా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేశారు.

### గణతంత్రం దినోత్సవం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీ



**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** గణతంత్రం దినోత్సవం సందర్భంగా సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో భారీ ఎత్తున తిరంగా బైక్ ర్యాలీని నిర్వహించారు .ఈ ర్యాలీలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంచిర్యాల, నస్పూర్ పట్టణాల్లో పలు వార్డుల్లో తిరంగా ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవం



**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రం లోని 51 వ డివిజన్ లక్ష్మి నగర్ కాలనీ లో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, బీసీ సంఘాల ఆధ్వర్యంలో 77 వా గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత్ మాత కి జై, మహాత్మా గాంధీ కి జై, భారత దేశ స్వతంత్ర సమరయోధులకు జోహార్లు అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, గత 28 సంవత్సరాల నుంఛి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్, కరువు భత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ పెంపుదల కోసం ,25 లక్షల సి పి ఆర్ ఎం ఎస్ వైద్య కర్చులు సాధించే విధంగా, 2016 నుండే పెరిగిన గ్రాడ్యుటీ 20 లక్షల పెంపుదల కోసం తదితర సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఎదురుకునే సమస్యల పరిష్కారం కోసం సంఘటితం ఐక్యా పోరాటాలకు సిద్దంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి, సింగరేణి విశ్రాంత ఉద్యోగులారా రాజకీయాలకు అతీతంగా సింగరేణి ఉద్యోగులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల కన్న ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాల మేరకు బీసీ లకు విద్య , ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని అదే విధంగా తెలంగాణా ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రాళ్ళబండి రాజన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య,ఆర్గనైజింగ్ కార్యదర్శి అడిచర్ల రాజేశం, నాయకులు చిప్ప రామస్వామి, విఘ్నేశ్, రాజన్న, లక్ష్మణ్, బాపు , భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



**గాంధీ పార్కు, మంచిర్యాల నగర పాలక సంస్థ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన కమిషనర్ జి. అన్వేష్**

**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** ప్రతి భారతీయుడు గణతంత్ర దినోత్సవ వేడుక గురించి తెలుసుకోవాలని ,అప్పటి మహనీయులను తెలుసుకోవాలని మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్ జి. అన్వేష్ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మంచిర్యాల పట్టణం లోని గాంధీ పార్కు వద్ద అలాగే మంచిర్యాల నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ జి. అన్వేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ముఖరం చౌరస్తా వద్ద జాతీయ జెండా నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజమనోహర్ ఆవిష్కరించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కమిషనర్ జి.అన్వేష్ తో పాటు అసిస్టెంట్ కమిషనర్ రాజమనోహర్, మేనేజర్ కరుణాకర్, రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఈఈ రాజేందర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బి.సంపత్, సానిటరీ సూపర్వైజర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పేరిట రైతుల జేబులకు చిల్లులు!

**మంచిర్యాలరూరల్ జనవరి26(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి పోర్టల్ ద్వారా ప్రభుత్వం పేద ప్రజల నుండి చలాన రూపంలో డబ్బులు గుంజుతుంది. భూమి హక్కుల నిర్వహణను సులభతరం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి పోర్టల్ నేడు రైతులకు ఆర్థిక భారం మారుతోందని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టా మార్పిడి, గిఫ్ట్ డీడ్, విరాసత్ (సక్సేషన్), పెండింగ్ మ్యుటేషన్,నాలా కన్వర్షన్,వ్యవసాయ భూముల అమ్మకం వంటి ప్రక్రియల కోసం రైతులు వేల నుంచి లక్షల రూపాయల వరకు చలానాల రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. అయితే అనివార్య కారణాల వల్ల లేదా అధికారుల సూచనల మేరకు రైతులు తమ దరఖాస్తులను క్యాన్సల్ చేసుకున్న సందర్భాల్లో వారు చెల్లించిన పన్ను తిరిగి వారి ఖాతాల్లో జమ కావడం లేదు.ఈ సమస్య బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలై, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ అదే అనవాయితీ కొనసాగుతుండటం రైతులను ఆగ్రహానికి గురిచేస్తోంది.సేవ లేదుు రీఫండ్ లేదు దరఖాస్తు క్యాన్సిల్ అయినా, సంబంధిత సేవ రైతుకు అందకపోయినా,చలానా రూపంలో చెల్లించిన డబ్బు ప్రభుత్వ ఖజానాలోనే మిగిలిపోతుండటం అన్యాయమని రైతులు వాపోతున్నారు.“సేవ ఇవ్వకపోతే ఫీజు ఎందుకు? ఫీజు తీసుకున్నాక పని జరగకపోతే డబ్బు ఎందుకు తిరిగి ఇవ్వరు?” అనే ప్రశ్నలు క్షేత్రస్థాయిలో వినిపిస్తున్నాయి. అధికారుల సూచనలే శాపమా?చాలా సందర్భాల్లో రైతులు డాక్యుమెంట్ల లోపాలు నిబంధనల స్పష్టత లేకపోవడం‘మళ్లీ అప్లై చేయాలి’ అనే అధికారుల సూచనలు వంటి కారణాలతో దరఖాస్తులను రద్దు చేసుకోవాల్సి వస్తోంది.కానీ క్యాన్సిల్ అయినా చలానా




రీఫండ్ వ్యవస్థ లేకపోవడం రైతుకు తీవ్ర నష్టం కలిగిస్తోంది. డిజిటలైజేషన్ పేరుతో ఆదాయ వనరా? భూభారతి పోర్టల్ పారదర్శకత,వేగం పేరుతో ప్రవేశపెట్టినా, రీఫండ్‌కు సంబంధించిన స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం ప్రభుత్వ వైఫల్యంగా భావిస్తున్నారు.డిజిటల్ పాలన అంటే కేవలం డబ్బు వసూలు చేయడమేనా? లేక ప్రజల పట్ల బాధ్యత వహించడమూ కాదా? అని రైతు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.ప్రభుత్వాల మార్పుడ రైతు సమస్య యథాతథం.బిఆర్ఎస్ అయినా, కాంగ్రెస్ అయినా ప్రభుత్వం మారింది గానీ రైతు సమస్య మాత్రం మారలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సేవ అందించని సందర్భాల్లో ఆటోమేటిక్ రీఫండ్ విధానం అమలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.భూమి మీద హక్కును చట్టబద్ధం చేసుకోవాలంటే రైతు పన్ను చెల్లించాల్సిందే.కానీ పని జరగకపోతే,దరఖాస్తు రద్దయితే, రైతు డబ్బు తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.లేకపోతే భూభారతి రైతుల విశ్వాసాన్ని కోల్పోయే వ్యవస్థగా మిగిలిపోతుందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి

## ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం

**ఆసిఫాబాద్, జనవరి 26 (ప్రజాజ్యోతి):** జనవరి 26వ రోజున 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాగజ్నగర్ పట్టణ పద్మశాలి సేవ సంఘం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన అధ్యక్షుడు దాసరి వెంకటేష్.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ..ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించింది, వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుంది ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణం అని అన్నారు. కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు బూర సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్ కుమార్, ఉపాధ్యక్షులు వంగరి రవికుమార్, పడాల రాజయ్య, పొట్లబత్తిని సదానందం, గౌరవ సలహాదారులు గడదాసు శంకరయ్య, వద్దేపల్లి రాజయ్య, సంయుక్త కార్యదర్శి వేముల వెంకటేష్, బూర్ల శ్రీనివాస్, అడెటి శంకర్, సామల సంతోష్, సామల రవీందర్, గుండు శ్రీనివాస్, దాసరి రమేష్, ఎక్కలదేవి శివరామకృష్ణ, బూర నిఖిల్, కొంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని గౌరవిద్దాం-అభివృద్ధిని సాధిద్దాం

- **లయన్ మోదుంపురం వెంకటేశ్వర్**
- **వరసిద్ధి గణేష్ మండలి ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు**

**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాజ్యాంగాన్ని గౌరవిద్దాం-అభివృద్ధిని సాధిద్దామని లయన్ మోదుంపురం వెంకటేశ్వర్ పిలుపు నిచ్చారు . మంచిర్యాలలోని సూర్యానగర్ రోడ్డు నంబర్ -21 లో 77వ గణతంత్ర వేడుకలను చాలా ఘనంగా జరిపారు . . మోదుంపురం వెంకటేశ్వర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు . సూర్యానగర్ కాలనీ వాసులకు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు, జిల్లా, రాష్ట్ర, దేశ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భముగా శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షులుగా గల కమిటీ ప్రపంచంలోని అనేక దేశాలు సందర్శించి 2 సంవత్సరాలు 11 నెలలు, 18 రోజులు శ్రమించి దేశము అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా ప్రతీ భారతీయుడు సురక్షితంగా హాయిగా జీవించే విధంగా ప్రపంచములో సుదీర్ఘమైన లిఖిత రాజ్యాంగం మనకు అందించారని అన్నారు . జనవరి 26 నుంచి అమలు అవుతున్న సందర్భముగా ఈ రోజును దేశమంతటా భారతీయులు అత్యంత ఆనందముగా ఉత్సాహంగా గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేను పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. దేశం మంచి అభివృద్ధి సాధిస్తున్నదని, మనమంతా రాజ్యాన్ని గౌరవించి బాధ్యత నడుచుకోవాలని తద్వారా భారత దేశం ప్రపంచంలో సగౌరవంగా, సమున్నంతంగా ఉంటుందనడంలో నాకు ఎలాంటి సందేహం లేదన్నారు. తర్వాత మిఠాయిలను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో సూర్యానగర్ కాలనీ వాసులు ఉడేం చంద్రయ్య, బుద్దార్థి రాజనర్సు, అల్లి శంకర్,పడాల మల్లా గౌడ్,బొమ్మారపు సుధాకర్ రెడ్డి,సంద వెంకటేశ్వర్లు, రూస సత్తయ్య, గంగుల లక్ష్మణ్,శ్రీపెల్లి మొగిలి, వాసాల సాంబయ్య, కుంబోజి ఆంజనేయులు, గడ్డం రామా గౌడ్, గంధం శంకర్, చిలగాని రాజకుమార్, చిలుముల శ్రీధర్,తంగేళ్లపెల్లి నాగాచారి, మద్రి రవి, ఉడేం బానేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రము లో ఒంటెద్దు పోకట,ఏకపక్ష నిర్ణయాలు,నియంత పాలన జరుగుతున్నది

మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్రము లో ఒంటెద్దు పోకట,ఏకపక్ష నిర్ణయాలు,నియంత పాలన జరుగుతుందని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఆరోపించారు .కొందమంది కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ కి భారీ చేరిన సందర్భంగా సోమవారం ఆయన మాట్లడారు.ఈ చేరిఅకల్తో మంచిర్యాలలో మేయర్ పీఠం కైవసంకై అడుగులు పడుతున్నాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల మోసాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీని నాయకులు వీడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు విసుకు వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మరిచి కేవలం అధికారాన్ని అడ్డుపెట్టుకొని నియంత పాలన చేస్తుందని దానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు నాయకత్వాన్ని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని 55 వ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ పోరెడ్డి రాజు, 49 డివిజన్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సత్తార్, 13 డివిజన్ కాంగ్రెస్ నాయకులు లింగమూర్తిలు వారి అనుచరులతో భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. వీరికి బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్లు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో వచ్చిన 6 గ్యారంటీలకు,420 హామీలకు ప్రజలు ఆకర్షితులై అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మంచిర్యాల ఎమ్మెల్యే గెలుపుకు కారణమయ్యాయని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రజలకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేక పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అలాగే మంచిర్యాలలో కాంగ్రెస్ అగ్ర నాయకుల అనుచరులు జరుగుతున్న దాడులు, బెదిరింపులు, సెటిల్మెంట్ల వలన కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని, స్థానిక ఎమ్మెల్యే పై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది అని అన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉండదని ,మంచిర్యాల నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం పై ప్రజల్లో వస్తున్న తీవ్రమైన వ్యతిరేకత , కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పై ప్రజల్లో విశ్వాసం కోల్పోయామని అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని తెలపడం జరిగిందన్నారు .ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు,మంచికి మారుపేరు, సామ్యూలు మన ప్రియతమ నాయకులు మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నాయకత్వంలో పార్టీలో చేరడం జరిగిందని చేరిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు,టి.బి.జి.కే ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ సింగరేణియన్ లకు ఘనంగా సన్మానాలు

సింగరేణి చైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి. కృష్ణ భాస్కర్



**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సంధర్భముగా కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం లో సింగరేణి ఆధ్వర్యం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డి. కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి వ్యాతంగా ఉత్తమ సింగరేణియులుగా ఎంపికైన అధికారులను ,ఉద్యోగులను సిఎండి చేతుల మీదుగా ఘనంగా సన్మానాలను నిర్విహించారు. ఈ వేడుకల్లో ఎం.విజయ భాస్కర్ రెడ్డి,జనరల్ మేనేజర్, బెల్లంపల్లి ఏరియా ను ఉత్తమ సింగరేణియన్ గా అలాగే ఉత్తమ అధికారులుగా ఎం.షాలెమ్ రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా, ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్, ప్రాజెక్ట్ మేనేజర్, జేవిఆర్ఓసి, సత్తుపల్లి ఏరియా, ఏ.గంగాధర శివ ప్రసాద్, అడిషనల్ మేనేజర్, జేకేఓసి, ఇల్లందు ఏరియా, జే.వీరభద్రుడు, డిజిఎం(ఈ,ఎం), పికేఓసి, మణుగూరు ఏరియా, డి.శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ, పర్సనల్ డిపార్ట్మెంట్, ఆర్జి-1 ఏరియా, మనోజ్ కుమార్, అడిషనల్ మేనేజర్, పి.వేణు,డిప్యూటీ మేనేజర్,(ఎఫ్ఎంఎంసి) , ఏఎల్పి ఏరియా, ఆర్.శ్రీనాధ్, అడిషనల్ మేనేజర్, కేటికే-8 ఇంక్లయిన్, భూపాలపల్లి ఏరియా, ఎం.కోటయ్య, ఎస్ఈ(ఈ,ఎం), గోలేటి సిహెచ్పి, బెల్లంపల్లి ఏరియా, ఎం.వెంకటేష్, డిప్యూటీ మేనేజర్, కాశీపేట్-1 ఇంక్లయిన్, మందమర్రి ఏరియా, ఐ.శ్రీనివాస్, కాలరీ మేనేజర్, ఎస్ఆర్పి ఓసిపి ఇంక్లయిన్, శ్రీరాంపూర్ ఏరియా, ఎం.మదన్ మోహన్, జిఎం(ఈ,ఎం) పిసిఎస్, ఎస్టిపిపి, టి.ఆనంద్ సుధాకర్, మెడికల్ సూపరింటెండెంట్, మెయిన్ ఆసుపత్రి, కార్పొరేట్ లకు శాలువాతో ప్రశంసా పత్రం ఇచ్చి సన్మానించారు . ఇక అదే విధంగా ఎన్సిడబల్యూఏ ఉద్యోగులలో ఉత్తమ సింగరేణియన్ లయిన కే.కమల్ కుమార్, సపోర్ట్ మ్యాన్, కేటికే-1 ఇంక్లయిన్, భూపాలపల్లి ఏరియా, ఎం.సాంబయ్య, హెడ్ఓవర్ మ్యాన్, జిడికే- ఓసి-1, ఆర్జి-××× ఏరియా, శ్రీ బి.ఓదెలు, ఎస్డిఎల్/ ఎల్హెచ్డి ఆపరేటర్, అడ్రియాల ప్రాజెక్ట్, పి.మల్లా రెడ్డి, హెడ్ఓవర్ మ్యాన్, జిడికే. ఓసిపి-×××,ఆర్జి-×× ఏరియా, సిహెచ్.రాఘవ రెడ్డి, ఫిట్టర్(ఓసిపి) జిడికే-సిఎం(2, 2ఏ - 5), ఆర్జి-× ఏరియా, జి.రమేష్, హెడ్ఓవర్ మ్యాన్, ఖైరిగూడ- ఓసిపి, బెల్లంపల్లి ఏరియా, బి.సత్యనారాయణ, హెడ్ఓవర్ మ్యాన్,కేకేఓసిపి, మందమర్రి ఏరియా, కే.సమ్మి రెడ్డి, ఎస్డిఎల్ ఆపరేటర్, ఆర్కేఎన్టి, శ్రీరాంపూర్ ఏరియా, కే.బాబూలాల్, ఈపి ఆపరేటర్, పికేఓసి, మణుగూరు ఏరియా, జి.బసవ సింగ్, జనరల్ ఆసిస్టంట్, కోయగూడెం ఓసిపి, ఇల్లందు ఏరియా, బి.సురేష్ బాబు, ఎలెక్ట్రీషియన్(ఓసిపి) వికేసిఎం, కొత్తగూడెం ఏరియా, కే.వెంకటేశ్వర్లు, ఈ.పి.ఆపరేటర్, జేసిఆర్ఓసి, సత్తుపల్లి ఏరియా, కే.శశిధర్, సీనియర్ ఆసిస్టంట్, ఎస్టిపిపి, ఎం.సత్యనారాయణ, ఫోర్మెన్, నైని లను శాలువాతో ప్రశంసా పత్రం ఇచ్చి సన్మానించారు సన్మానించారు. డాక్టర్ ఆర్.కృష్ణ మూర్తి, డివై.సిఎంఓ(స్పెషలిస్ట్), మెయిన్ ఆస్పత్రి, కొత్తగూడెం కు డాక్టర్ బి.ఎన్.కేశవ రావు మెమోరియల్ అవార్డును అందించారు. సింగరేణి సంస్థ వ్యాప్తముగా నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ 5.0 లో ఉత్తమ ఏరియా గా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియా కు అలాగే స్వచ్ఛతా హి సేవ-2025 కార్యక్రమం లో ఉత్తమ ఏరియా గా ఎంపిక అయిన మణుగూరు ఏరియా, ఉత్తమ మొదటి ఏరియా గా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియా లకు ట్రోఫీలను కూడా ఈ సందర్భంగా అందజేశారు.



# మహనీయుల సేవలను అందరు గుర్తుంచుకోవాలి

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** మహనీయుల సేవలను అందరు గుర్తుంచుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి కోరారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంచిర్యాల పట్టణం అర్చన టెక్స్ చౌరస్తాలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు అలాగే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం వద్ద బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరు వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు . ఈ కార్యక్రమానికి బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ బిజెపి నాయకులు ,కార్యక్రట్లు పాల్గొన్నారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీజేపీ పార్టీలో చేరికలు



**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 16 వ డివిజన్ ముల్కల్ల కు చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు బైరి లక్ష్మి- చుక్కయ్య సోమవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ పార్టీలో చేరారు . వారికి బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# గంభీరావుపేట అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**తిర్యాణి, జనవరి 26 (ప్రజా జ్యోతి):** తిర్యాణి మండలంలోని గంభీరావుపేట గ్రామ అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీలకు కట్టుబడి ఉన్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ అన్నారు సోమవారం ఆయన గంభీరావుపేట గ్రామంలో పర్యటించి, స్థానిక సమస్యలపై ఆరా తీశారు. గ్రామంలో నూతనంగా నిర్మించే గ్రంథాలయ భవనం, యువత కోసం ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ స్థలాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, గంభీరావుపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. యువత చదువుకోవడానికి లైబ్రరీ, శారీరక దృఢత్వం కోసం ఓపెన్ జిమ్ వంటి కనీస వసతులను త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, పెరుమాండ్ల వెంకటేశం గౌడ్, బుద్దె విజయ్, వెద్మ శంకర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొక్కనపల్లి సాయికిరణ్, సర్పంచులు మడావి రాజేష్, జుమ్మిడి కిష్టయ్య, నైతం మంగు, ఏదుల సుమలత, తుంరం మాన్కు, టేకం సురేష్, ఉప సర్పంచ్ కొదురుపాక పవన్, అంకత్ శ్రావణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఆత్రం సుగుణక్క

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 26 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గొండ్వాన ఫౌండేషన్ మరియు ఆసిఫాబాద్ అడ్డా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అధ్యక్షురాలు ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్ తో కలిసి అన్ని వార్డులను సందర్శించి, చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అనంతరం రోగులకు పండ్లను పంపిణీ చేసి ధైర్యం కల్పించారు. ఆమె మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొని, యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గొండ్వాన ఫౌండేషన్ చైర్మన్ సిడాం తిరుపతి, ఆసిఫాబాద్ అడ్డా అయూబ్, యూత్ కాంగ్రెస్



జిల్లా అధ్యక్షుడు గుండ శ్యామ్, సర్పంచ్ టెకం గంగారాం, కోవా ఇందిరా, ప్రభాకర్, నాందేవ్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు

# అధికారంలో ఒక అడుగు వెనక్కి ఉన్న!నా ప్రజల హృదయాల్లో నేనెప్పుడూ ఉంటాను

**మాజీ సర్పంచ్ సిడాం అన్నిగని సన్మానించిన:నూతన సర్పంచ్, ఉప సర్పంచ్**

**ఆసిఫాబాద్, జనవరి 26 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని చౌపన్ గూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ సర్పంచ్ సిడాం అన్నిగని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దుర్వ జైనుబాయి, ఉప సర్పంచ్ ఆత్రం ముత్త సన్మానించారు. ఈ సందర్భంగా గతంలో గెలుపొందిన మాజీ సర్పంచ్ అన్నిగా ప్రజలకు అందించిన సేవలను వారు నూతన గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్ లు కొనియాడారు.మునుముందు తమ సేవలను ప్రజలు అంకితం చేయాలని వారు కోరారు.గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల



కష్టనష్టాలను తెలుసుకోవాలని మాజీ సర్పంచ్ అన్నిగా విజ్ఞప్తి చేశారు.తాను అధికారంలో ఒక అడుగు వెనక్కి ఉన్న నా ప్రజల హృదయాల్లో నేనెప్పుడూ ఉన్నానని పేర్కొన్నారు. ప్రజలకు, గ్రామాభివృద్ధికి ఆటంకాలు ఎదురయితే సహించ బోమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంగాపూర్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**త్రివర్ణ పథకం ఆవిష్కరణ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 26 ప్రజా జ్యోతి:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, గంగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుర్లే రామచందర్ త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశం చారి,ఉప సర్పంచ్ లెండ్గురే ఇస్తారు గంగాపూర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు జాతీయ జెండాకు గౌరవం పలికారు, దేశభక్తి భావాలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమం ఉత్సాహభరితంగా, ప్రశాంత వాతావరణంలో ముగిసింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలలో జాతీయత భావన పెంపొందించడానికి, రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.







# వాహన తనిఖీల్లో గుడుంబా పట్టివేత

**రామకృష్ణాపూర్, జనవరి 26 (ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుంబా సరఫరా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అబ్రహం నగర్ ప్రాంతంలో వాహనాల తనిఖీల్లో అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న పులిమడుగు గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తి వద్ద 150 ప్యాకెట్ల సుమారు 8 లీటర్ల గుడుంబా, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. గుడుంబా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అంకుసాపూర్ గ్రామపంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 26 ప్రజా జ్యోతి:** దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అంకుసాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 8.30 గంటలకు గ్రామపంచాయతీ సర్పంచ్ టేకం గంగారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించగా, దేశభక్తి నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత, ఉప సర్పంచ్ దుర్గం లక్ష్మి , పంచాయతీ సిబ్బంది, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, భారత రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. కార్యక్రమం పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జనత పార్టీ నేతలు

**రెబ్బెన 26 ప్రజా జ్యోతి న్యూస్ :** రెబ్బెన మండల్ గోలేటి గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు. కార్యకర్తలు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి. జిల్లా ఉపాధ్యక్షులు గుల్బం చక్రపాణి. అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి. కార్యదర్శి నవీన్ గౌడ్. మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ ఐక్యత. సమగ్రతను కాపాడుకోవాలని. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ రోజున మన దేశం యొక్క ప్రయాణం న్యాయం. స్వేచ్ఛ. సమానత్వం. సోదర భావం యొక్క ప్రజాస్వామ్య విలువలతో దృఢంగా నిర్ధారించిన మన రాజ్యాంగ నిర్మాతలకు శ్రద్ధాంజలి ఘటిద్దాం మన దేశాన్ని బలోపేతం చేయడానికి ఆత్మనిర్భర్ దీక్షిత్ భారత్ ను సహకారం చేసుకోవడానికి మనం సమిష్టిగా కృషి చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జగన్నాథ హోదేలు. పంబాల సత్యనారాయణ. ములుకుంట్ల ప్రకాష్. శనివారపు శ్రీనివాస్. కేసరి అజయ్ గౌడ్. దుర్గం వసంతరావు. శేఖర్. రవి. సృజన్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



# విద్యార్థులు దేశ భక్తి కలిగి ఉండాలి



మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ): విద్యార్థులు దేశ భక్తి కలిగి ఉండాలని ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ తెలిపారు. మంచిర్యాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనూష,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థినిలు వివిధ రకాల పిరమిడ్స్ ఆకారాలలో జెండాకు అభివాదం చేశారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు దేశ భక్తి కలిగి ఉండాలని, ప్రభుత్వం యువతకు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొంటు, నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. అదేవిధంగా అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని, మీరు ఎదుగుతూ దేశ ఎదుగుదలకు తోడ్పడాలని, ప్రపంచంలో భారతదేశాన్ని ఉన్నతంగా నిలపాలని సందేశాన్ని ఇచ్చారు. కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ కే.సరిత, యూనిట్ 1,యూనిట్ 2 కోఆర్డినేటర్స్ కే.రజిత,ప్రభావతి మొదలైన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థినిలు ప్రదర్శించిన వివిధ రకాల పిరమిడ్స్ ఆకారాలలో,అలాగే అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## అన్ని రంగాల్లో సరండి గ్రామపంచాయతీని అభివృద్ధి బాటలో ముందు ఉంచుతా

**ఏరికోరి గెలిపించిన మీ సర్పంచ్ ప్రజల హామీని నమ్మకాన్ని వమ్ము చేయబోను**

**గ్రామపంచాయతీ అభివృద్ధికి తగ్గేదెలే!గ్రామపంచాయతీ భవనం నిర్మిస్తా**

**గ్రామ అభివృద్ధి ఆశలన్నీ సర్పంచ్ బాపూజీ పైనే భారం**

**గత ఐదేళ్ళల్లో..కానిది చేసి చూపిస్తా:ప్రజల విజ్ఞప్తి మన్నిస్తా**



ఆసిఫాబాద్, జనవరి 26 (ప్రజాజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ మొహార్లే బాపూజీ మాట్లాడారు..సోమవారం మొదటి గ్రామ సభలో అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మొదటి గ్రామ సభలో ఆయన ప్రసంగించారు .కూరుకుపోయిన అనేక పనులను నెరవేరుస్తానని తెలిపారు. పోయిన గత ఐదేళ్లల్లో కాని బరువంత, బారమంత నూతన రెండో గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన మొహార్లే బాపూజీపై ప్రజల ఆశలు ముడి పడ్డాయి. గ్రామ పంచాయతీకి మొదటగా ప్రధానంగా గ్రామపంచాయతీ కార్యాలయం లేదు అది కనీసం గ్రామపంచాయతీ కార్యాలయం భూమి పూజకు సైతం గతంలో నోచుకోలేదనేది గమనార్హం.గతంలో నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎనకటి ప్రాథమిక పాఠశాలలో కొట్టుమిట్టాడు.. కొనసాగుతోంది. అక్కడ కనీసం గ్రామ సభకు జనం పెరిగితే స్థలం కూడా కొరవడుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పుడు రెండోసారి గెలుపొందిన సర్పంచ్ బాపూజీ పై ఉన్న బారమంత పడి ప్రజల ఆశలన్నీ ఆయన పాలనపై ముడిపడి ఉన్నాయనేది అతిశయోక్తి కాదు. ఆయన నూతన మొదటి గ్రామ సభలో ప్రజలు ప్రధానంగా గ్రామపంచాయతీ కార్యాలయం కావాలని ఎట్టిపరిస్థితుల్లోనూ అది చేసి తీరాలని మంకు పట్టు పట్టి అడిగి కూర్చున్నారు.అయిన సర్పంచ్ తగ్గేదెలే అన్నట్టుగా కేవలం దాదాపు ఇరవై రోజుల్లోనే గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ, పనులు మొదలు పెడతానని ప్రజానీకానికి సగర్వంగా ఆధారిత పలికారు. తాను గ్రామ అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలో ఏ సమస్యలున్నా పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. గ్రామంలో నూతనంగా నిర్మించే గ్రామపంచాయతీ భవనానికి ప్రజలందరూ, యువత తనకు సహకరించాలని కోరారు. ప్రజలందరూ ఏరికోరి గెలిపించిన సర్పంచ్ ప్రజల హామీని నమ్మకాన్ని ఎన్నటికీ వమ్ము చేయబోనని ఆయన ప్రజలకు సూచించారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణం త్వరలోనే మొదలు పెడతామని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో సరండి గ్రామపంచాయతీ అభివృద్ధి బాటలో ముందుగా నడిపిస్తానని తెలిపారు. యువత చదువుల్లో, ఆటపాటల్లో జిల్లా, జాతీయ స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు.

## బీజేపీ తోనే మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధి సాధ్యం

మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ): బీజేపీ తోనే మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి మంచిర్యాల పట్టణం 59 అలాగే 47 డివిజన్‌లలో ఇంటి ఇంటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధి బీజేపీ పార్టీ తోనే సాధ్యమని, కార్పొరేషన్ లో బీజేపీ అభ్యర్థి మేయర్ గా గెలిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీ గా అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజలు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.





## ప్రజాజ్యోతి కథనానికి అధికారుల స్పందన

మంచిర్యాలరూరల్ జనవరి 26 (ప్రజాజ్యోతి): ప్రజాజ్యోతి పత్రికలో జనవరి 23న ప్రచురితమైన "రహదారిపై చీకట్లో వాహనదారుల ప్రయాణమెల" అనే కథనానికి అధికారులు స్పందించారు.మంచిర్యాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాళ్లవాగు ఉన్న పాత మంచిర్యాల బ్రిడ్జిపై లైట్లు ఏర్పాటు చేశారు.దీంతో రాత్రి సమయంలో వాహనదారులకు ఇబ్బందులు తొలగి ప్రయాణం సురక్షితంగా మారింది.

## మంచిర్యాల శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల శ్రీ చైతన్య పాఠశాల లక్ష్మీనగర్ బ్రాంచ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . మంచిర్యాల ఏజీఎం అరవింద్‌రెడ్డి, ఇంచార్జిలు శ్యామ్, అనగమాత సమన్వయంతో ప్రిన్సిపాల్ అయూబ్ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుక గురించి మాట్లాడారు .ఈ సందర్భంగా విద్యార్థులు మూడు రంగుల దుస్తులతో నృత్యం చేశారు. అబ్బాయిలు పిరమిడ్లు ప్రదర్శించారు. నేడు జరిగిన అన్ని కార్యక్రమాలకు ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## డీసీసీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఆసిఫాబాద్,టౌన్ జనవరి 26 ప్రజా జ్యోతి: ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనతో కార్యక్రమానికి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విట్టల్, నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యాంనాయక్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం దేశ ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ గౌరవానికి ప్రతీక అని తెలిపారు. రాజ్యాంగ ఆశయాలను కాపాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ నిరంతరం ముందుంటుందన్నారు. దేశ ఐక్యత, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలే పార్టీకి మార్గదర్శకాలు అని పేర్కొన్నారు. ఆమె తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి పథకాలు పేదలు, మహిళలు, రైతులు, కార్మికులకు నేరుగా లబ్ధి చేకూరుస్తున్నాయని తెలిపారు.

# ప్రస్తుత కాలంలో వృద్ధులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురి అవుతున్నారు



**మంచిర్యాల, 26, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణము గోదావరి రోడ్డులో గల సన్ సైన్ డే కేర్ సెంటర్ లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రావుస్ ఖాన్ ముఖ్య అతితిగా పాల్గొని పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా లెక్చరర్ అల్లాడి చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వయో తెలంగాణ వయవృద్ధుల సంక్షేమ సామాఖ్య ఉద్దేశాలను, ఆశయాలపై మాట్లడారు. ప్రస్తుత కాలంలో వృద్ధులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశించిన విధంగా జీవన ప్రమాణాలను మెరుగుపరచకపోవడం దురదృష్టకరమన్నారు. నిరక్షరాస్యత పెరిగిపోతున్న గృహహింస ,సామాజిక రుగ్మత, నిరాశ నిస్పృహ్హలతోదజీవిస్తున్న వృద్ధులకు ఆత్మవిశ్వాసాన్ని గౌరవాన్ని పెంచాలన్నారు. ప్రభుత్వం నుంచి చట్టపరంగా రావాల్సిన రాయితీలను ఇప్పించడం వంటి కార్యక్రమాలను మానవ సేవా దృక్పథంతో చేపట్టడానికి 2013 జూన్ 13 న కొందరు ఔస్తాహికులతో స్థాపించబడిందే ఒకరి జీవన విధానం ఇతరులకు ఆదర్శంగా మారడం ఈ గ్రూపు ప్రధాన ప్రయోజనమని సభ్యుల మధ్య ప్రేరణ ,ధైర్యం సానుకూల ఆలోచన పంచుకోవడమే అందరి లక్ష్యమని వివరించారు. గణతంత్రం దినోత్సవ సందర్భంగా వయో వృద్ధులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలపొందిన వారికి రిటైర్డ్ లెక్చరర్ అల్లాడి చక్రపాణి బహుమతి ప్రధానం చేశారు. వివరాల ప్రకారం క్యారమ్స్ పోటీలలో సింగిల్ లో కె సదాశివరావుకు మొదటి బహుమతి, ఎంఎస్ అలీ బేగ్ కు ద్వితీయ బహుమతి, అలాగే క్యారమ్స్ డబుల్సులో కే సదాశివరావు, ఏ శంకరయ్య లకు మొదటి బహుమతి, సి నరేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి లకు ద్వితీయ బహుమతులను అందజేశారు. అదేవిధంగా చెస్ పోటీలో అల్లాడి కిషన్ కు ప్రథమ బహుమతి, సి నరేందర్ రెడ్డి కి ద్వితీయ బహుమతి, తంబో లాలో కే దేవిదాస్ కు ప్రథమ బహుమతి, పి శంకరయ్యకు ద్వితీయ బహుమతి, పాటల పోటీలలో కే బాబురావుకు ప్రథమ బహుమతి, సిహెచ్ రామయ్యకు ద్వితీయ బహుమతిని అందజేశారు. అనంతరం చలికాలం దృష్ట్యా మంచిర్యాల పట్టణంలోని ఎన్టీఆర్ నగర్లో గల 15 పేద కుటుంబాలకు, అదేవిధంగా కల్వరి యువశక్తి అనాధాశ్రమంలో ఐదుగురికి 20 బ్లాంకెట్ లను హెల్ప్ ఏజ్ ఇండియా వారి సౌజన్యంతో వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సైండ్ల ముండయ్య, కార్యదర్శి కె ఎం ఎస్ రెడ్డి, కార్యవర్గ సభ్యుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మంచిర్యాల జిల్లా తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ కార్యవర్గ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# కేరమేరి టీడబ్ల్యూ పిఎస్ పాఠాగూడలో 77వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు

**కేరమరి జనవరి 26 ప్రజా జ్యోతి:** కేరమేరి మండలంలోని టీడబ్ల్యూ పిఎస్ పాఠాగూడ పాఠశాలలో 77వ స్వతంత్ర దినోత్సవం ఘనంగా జరగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు చంద్రకళ, రాజేష్, గ్రామస్తులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేదికపై జాతీయ గీతాలు, కవితా పఠనాలు, నాటకాలు మరియు జాతీయత భావన పెంపొందించే వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించడానికి ముఖ్య సూచనలు చేశారు. పాఠశాల నిర్వాహకులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు. కార్యక్రమంలో విద్యార్థులకు చాకోలెట్లు, బహుమతులు పంపిణీ చేయడం ద్వారా స్వతంత్ర దినోత్సవ ఉత్సాహాన్ని మరింత ప్రేరణాత్మకంగా మార్చారు. వారు ప్రత్యేకంగా దేశభక్తి, క్రమశిక్షణను దృష్టిలో పెట్టుకుని ప్రతీ విద్యార్థి ప్రభావవంతంగా ఎదగాలని తెలిపారు.



# తహసీల్దార్ దిలీప్ కుమార్ కు ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం.

లక్షెట్టిపేట, జనవరి 26(ప్రజాజ్యోతి) : 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రెవెన్యూ శాఖలో విశేష సేవలందించినందుకు గాను లక్షెట్టిపేట తహసీల్దార్ కమ్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ దిలీప్ కుమార్ ను ప్రభుత్వం ప్రశంస పత్రం పురస్కారంతో గౌరవించింది. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా దిలీప్ కుమార్ ప్రశంస పత్రం అందుకున్నారు. సీనియర్ తహసీల్దార్ గా రెవెన్యూ శాఖలో దిలీప్ కుమార్ సేవలు మరువలేనివని కలెక్టర్ పేర్కొన్నారు. పురస్కారం అందుకున్న అనంతరం తహసీల్దార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. వృత్తి పరమైన నైపుణ్యాన్ని అంకిత భావంతో నిర్వర్తిస్తూ, ఆత్మ విశ్వాసంతో ప్రజలకు మరింతగా మెరుగైన సేవలందిస్తానని తెలిపారు. రెవెన్యూ శాఖలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రయత్నం చేస్తానన్నారు. తహసీల్దార్ కు ప్రశంస పత్రం పురస్కారం రావడం పట్ల తోటి ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.





## కెరమెరి నవోదయ హై స్కూల్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**కేరమేరి జనవరి 26 ప్రజా జ్యోతి:** కెరమెరి మండల కేంద్రంలోని నవోదయ హై స్కూల్‌లో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. సుగుణక్క మాట్లాడుతూ, “విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలనతో చదువుకోవాలి. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించడం అవసరం. దేశభక్తితో ముందడుగు వేస్తూ సమాజానికి, దేశానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలి” అని పిలుపునిచ్చారు. క్రొత్త విద్యార్థులను ప్రోత్సహిస్తూ, పాఠశాల సిబ్బంది ఆమెను శాలువాతో సన్మానించారు. అదే సందర్భంగా పలు విద్యార్థులకు చాకోలెట్లు, పరీక్ష ప్యాడ్లు వంటి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానాధ్యాపకులు, కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించిన సిబ్బందికి సుగుణక్క అభినందనలు తెలిపారు. విద్యార్థులు జాతీయతాభిమానంతో, దేశభక్తితో శ్రద్ధగా ఈ వేడుకలో పాల్గొని, దేశాభివృద్ధి మార్గంలో తమ కర్తవ్యాన్ని గుర్తు చేసుకున్నారు.

## పెద్దకర్మ కార్యక్రమానికి ఆర్థిక సహాయంఅందజేత..



**చింతలమానేపల్లి:జనవరి 26,(ప్రజాజ్యోతి,) ప్రతినిధి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా,కౌటాల మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన బీద రైతు ఆదే శంకర్,అనారోగ్యంతో బాధపడుతూ గత మూడు రోజుల క్రితం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న కన్నెపల్లి గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి, ఉప సర్పంచ్ మోర్లే సమతరాజు, మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ, పెద్దకర్మ కార్యక్రమానికి తమ వంతు ఆర్థిక సహాయం అందించజేశారు. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి గ్రామ మాలి సంఘం యువజన అధ్యక్షుడు మోర్లె పాండురంగ్,వార్డు సభ్యులు చెన్నూరి తిరుమలేష్, మందాడే విజయ్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అగ్రీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**లక్షెట్టిపేట జనవరి26(ప్రజాజ్యోతి) :** పట్టణంలోని అగ్రీ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ ప్రధాన కార్యదర్శి సుద్ధపల్లి వేణుగోపాల్, సీనియర్ అగ్రి ఎంప్లాయిస్ కూడెల్లి భూమేష్, నెల్కి శంకర్, కల్లాల రమేష్, అత్తె సుధాకర్, పెండం తిరుపతి, గొర్ల సుధాకర్, చెరుకు వేణుగోపాల్, చుంచు సతీష్, వెంకటేష్, సురేష్, శ్రీనివాస్, కొల సతీష్, పెట్టం కుమార్, గడిగొప్పుల రాజు, బుద్దె శ్రీనివాస్, పవన్, శ్రీనీత్, రేగుంట రమేష్, తిరుపతి, వరుణ్, రాజేష్ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్స్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీపార్టీ సిర్పూర్ నియోజకవర్గంఇంచార్జి,సిర్పూర్ కాగజ్ నగర్ మున్సిపల్ ఇంచార్జి ల నియామకం..

**చింతలమానేపల్లి:జనవరి 26,(ప్రజాజ్యోతి).ప్రతినిధి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంసిర్పూర్ నియోజకవర్గం ఇంచార్జి, సిర్పూర్కాగజ్ నగర్ మున్సిపల్ ఇంచార్జి ఖాళీగాపదవులు ఉన్నందున, మున్సిపల్ ఎ న్నికలుసమీపిస్తున్నందున, పార్టీ బలోపేతం, నియోజకవర్గం అభివృద్ధి కై పాటుపడాలని, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్,రాష్ట కోఆర్డినేటర్ నిషాని రామచందర్ ఆదేశాలమేరకు సిర్పూర్ నియోజకవర్గ బిఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గా అన్సర్ హుస్సేన్, సిర్పూర్ కగజ్ నగర్ మున్సిపల్ ఇంచార్జి గా అబ్దుల్ హకీమ్ల, లను నియమిస్తూ ప్రకటన జారీ చేసిన కుమురంభీమ్ అసిఫాబాద్ జిల్లా బిఎస్పీ పార్టీ అధ్యక్షులు డి. తుకారం.



జిల్లా కార్యవర్గ సభ్యులు దొంగ్రే అరుణ్ కుమార్ ముసద్దిక్ హుస్సేన్ మసద్దిర్ హుస్సేన్ పాల్గొన్నారు..

## మిషన్ భగీరథ నీళ్లు రాక వీరవెల్లిలో తీవ్ర ఇబ్బందులు

**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 26 ప్రజా జ్యోతి:** కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కౌటాల మండలం వీరవెల్లి గ్రామంలో గత 3040 రోజులుగా మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కాక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో తాగునీటి కోసం చేతి పంపుల వద్ద గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. సాధారణంగా వారం, పది రోజులు సమస్య ఉంటే ఓపిక పట్టవచ్చుగానీ, నెలకు పైగా నీళ్లు రాకపోవడంతో ప్రజల సహనం నశిస్తోంది. కూలీ నాలి చేసుకుంటూ జీవనం సాగించే గ్రామ ప్రజలు, ఒక బకెట్ నీళ్ల కోసం విలువైన సమయాన్ని వృథా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితులు వీరవెల్లి గ్రామపంచాయతీలో కొనసాగడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, మండల అధికారులు, సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నాము అనీ వారు పేర్కొన్నారు





## కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల

**జనవరి 26, సిర్పూర్ (టి) నియోజక వర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ హరిత, జిల్లా ఎస్పీ నీతిక,జిల్లా అధికా రులు, జెసి డేవిడ్, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, డిఎఫ్ఓ నీరజ్ కుమార్, వివిధ శాఖల అధికారులు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్, ఎమ్మెల్యే కోవా లక్ష్మి,ప్రజా ప్రతి నిధులతో కలిసి పరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీ డీఓ సత్యనారాయణ, పఆసుపత్రి లోపత్రిలో సుప్రింటెంట్ డాక్టర్ జోగేందర్, మండల విద్యాధికారి కార్యాలయంలో ఇన్చార్జి ఎంఈఓ సదాశివుడు,అగ్రికల్చర్ కార్యాల యంలో ఏవో గ్రీష్, అటవీ క్షేత్రధి కారి కార్యాలయంలో సెక్షన్ ఆఫీసర్ అక్తర్,సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ప్రిన్సి పాల్ శారద, కాగజ్నగర్ డిపిఏపీ లో ఇన్చార్జి ప్రిన్సిపాల్ భాగ్య, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యంలో ఎస్ఓ సుధా,ఆశ్రమ బాలురవసతిగృహంలో హెడ్మాస్టర్ రవీందర్,ఆశ్రమ బాలికల వసతి గృహంలో హెడ్మాస్టర్ కన్నయ్య, గ్రామపంచాయతీ కార్యాలయం లో,సర్పంచ్ నాగమణి,ఎస్సార్ ప్రైవేట్ స్కూల్లో కరస్పాండెంట్ సంతోష్,ఈడెన్ గార్డెన్ ప్రైవేట్ స్కూల్లో కరస్పాండెంట్ బైజు జాన్, అదేవిధంగా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో అధికా రులు ప్రజాప్రతినిధులు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.




## సుర్దాపూర్ గ్రామపంచాతి లోని 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కెరమేరి జనవరి 26 ప్రజా జ్యోతి:** దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సుర్దాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు గ్రామపంచాయతీ సర్పంచ్ కుర్సెంగా, రాధబాయ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించగా, దేశభక్తి నినాదాలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తరుణ్ గౌడ్ ఉప సర్పంచ్ సాగర్,గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, భారత రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. అనంతరం గ్రామ సభ నిర్వహించడంజరిగింది గ్రామ సమస్యల పైన అభివృద్ధి కొరకు ముందుకువెళ్ళలని వివరించారుఈ కార్యక్రమం పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

### కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం నల్లూరి మహేష్..

**మందమర్రి, జనవరి 26(ప్రజాజ్యోతి):** మందమర్రి / మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న నల్లూరి మహేష్. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా తను అవార్డ్ అందుకోవడం జరిగిందని అన్నారు. తనకు స్ఫూర్తినిచ్చిన పోలీస్ అధికారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రశంసా పత్రం తన సహా ఉద్యోగులకు అంకితం అని అన్నారు.



## గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాంగ్వి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు పంపిణి

**కేరమేరి జనవరి 26 ప్రజా జ్యోతి:** గణతంత్ర దినోత్సవం సందర్భంలో గ్రామపంచాయతీ సాంగ్వి ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ కార్పెత విమలబాయి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు విరాళంగా పంపిణీ చేయబడింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిడం హీరు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సెక్రటరీ, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ విమలబాయి విద్యార్థుల ఆరోగ్యం, సౌకర్యాలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలను నిర్వర్తించడం కొనసాగిస్తామని తెలిపారు.

## గణతంత్ర దినోత్సవ పరేడ్ పాల్గొన్న సమతా సైనిక దళ్



**వాంకిడి,జనవరి 26(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండల కేంద్రం లో గత 16వ నుండి 25 వరకు తెలంగాణ రాష్ట్ర మాస్టర్ ట్రేడర్ గోవర్ధన్ నిర్వహించిన శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన 45 మంది సమతా సైనిక దళ్ కమాండర్ క్యాడర్ సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా మార్చి ఫస్ట్ నిర్వహించి తిరువన్న పథకానికి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి సెల్యూటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మార్చి ఫస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్, బౌద్ధ ఉపాసకులు పాండు జాడే,నాయకులు బల్వంత్, విద్యాసాగర్, అరుణ్, రమేష్ మనోజ్,ఇంద్రజీత్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్

**కెరమెరి కేరమేరి 26 ప్రజా జ్యోతి:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కెరమెరి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెందోర్ ఆనందరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, జీపీ కార్యదర్శి, కారోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు.



# తెలంగాణ ఏక్తా సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నిర్మల్, జనవరి 26 ( ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఏక్తా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం 26 జనవరి కి సొసైటీ స్థాపకులు చైర్మన్ సొసైటీ అధ్యక్షులు హబీబ్ జిలాని చేతుల మీదుగా జెండా ఎగరవేయడం జరిగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కుల,మతాలకు అనుకూలంగా రాజ్యాంగాన్ని రాశారు. డాక్టర్ అంబేద్కర్ తో పాటు వారి మొత్తం టీం కూడా అందులో భాగ్యస్వామ్య మై రాజ్యాంగాన్ని స్పష్టంగా వివరించారు. అని సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ ముజాహిద్ తెలిపారు. వచ్చే నెలలో మున్సిపల్ ఎలక్షన్ ఉన్నాయి. అందరూ జాగ్రత్తగా ఉండాలి గొడవలు చేయకుండాదప్రశాంతంగా ఎలక్షన్ నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం స్థాపకులు షేక్ ముజాహిద్ , అధ్యక్షులు హబీబ్ జిలాని, తెలంగాణ రాష్ట్ర ముస్లిం ఏక్తా సంఘం ఉపాధ్యక్షులు అమీన్ పటేల్, ప్రధాన కార్యదర్శి అల్మాస్, ఉపాధ్యక్షులు అబ్దుల్ సాజిద్, అప్రోచ్ పాషా ఖాన్, సొసైటీ నిర్మల్ టౌన్ అధ్యక్షులు ముసేఫ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఫాజిల్ హాష్మి,ఇమ్రాన్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

**జెండా ఆవిష్కరించిన సయ్యద్ హైదర్**



**నిర్మల్, జనవరి 26 (ప్రజా జ్యోతి):** భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, నిర్మల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జెండా వందనం అనంతరం సయ్యద్ హైదర్ మాట్లాడుతూ దేశ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సామాన్యుడికి మెరుగైన విద్య, వైద్యం అందించడమే ఆమ్ ఆద్మీ పార్టీ లక్ష్యమని, జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ బైండ్ల శ్రీనివాస్,నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్, నిర్మల్ జిల్లా జనరల్ సెక్రెటరీ అబ్దుల్ సాదిక్,నిర్మల్ జిల్లా ట్రెజరీ, ముఖ్య నాయకులు గోల్కొండ రాజమణి,వసంతరావు, కిషన్ రావు ,అబ్దుల్ వహీద్ షేక్, ఇమామ్ రవి, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు.

# జిల్లాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**నిర్మల్, జనవరి 26 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ముఖ్య అతిథులుగా హాజరై పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పరేడ్ కమాండర్గా వ్యవహరించిన ఆర్ఐ రమేష్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీకి గౌరవ వందనం సమర్పించింది. అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఆ తర్వాత పోలీసు అధికారులకు, సిబ్బందికి తమ తమ విధుల్లో ప్రతిభ కనబర్చినందుకు కలెక్టర్,ఎస్పీ, వారికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**నిర్మల్, జనవరి 26 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, గాంధీ పార్క్, ట్యాంక్ బండ్ లలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ట్యాంక్ బండ్ లో గల అంబేద్కర్ విగ్రహానికి, గాంధీ పార్క్ లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ,ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, పట్టణ బీజేపీ నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





**సాత్నాల మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**అదిలాబాద్ టౌన్ జనవరి 26 ( ప్రజాజ్యోతి ):** అదిలాబాద్ జిల్లా సాత్నాల మండల కేంద్రంలో బిజెపి శాఖ ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జనగణమన గేయాన్ని పాడి జాతీయ జెండాను ఎగురవేసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాత్నాల మండలం బీజేపీ ఇంచార్జ్ పోతురాజు రమేష్, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు అష్టక్ సుభాష్, ఎంపిటిసి ఇన్చార్జ్ సురేష్, పంద్రా రాము, రాటోడ్ రోహిదాస్, దినేష్, కాలురామ్,పర్ సంతోష్, అల్చట్టి స్వామిబి, సంజు, రాము,తారు, లింగ రెడ్డి, రామారావు, తదితరులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలవికాస వాటర్ ప్లాంట్ క్యాలెండర్ ఆవిష్కరించిన - చైర్మన్ సోంరావ్



**నేరడిగొండ జనవరి 26 ( ప్రజా జ్యోతి ):** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామంలో ఈరోజు బాల వికాస వాటర్ ప్లాంట్ క్యాలెండర్ ని వాటర్ ప్లాంట్ చైర్మన్ చంద్ర సోమ్ రావ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వాటర్ ప్లాంట్ చైర్మన్ చంద్ర సోమ్ రావ్ మాట్లాడుతూ, బాల వికాస వాటర్ ప్లాంట్ నీటిని తాగడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉండవచ్చని మాటికి జ్వరాలు రావడం కానీ డెంగ్యూ మలేరియా మసూచి వ్యాధులు గ్రామం లో చాలా తక్కువగా వస్తున్నాయని తెలియజేస్తూ, ప్రతి ఒక్కరు కూడా శుద్ధి అయిన నీటిని త్రాగాలని, శుద్ధి నీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. అతి తక్కువ రేటుకు 5 రూపాయలకె 15 లీటర్ల నీటిని ఇవ్వడం జరుగుతుంది. అని ప్రతి గ్రామ గ్రామాన కూడా బాల వికాస వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఇందులో చైర్మన్ చంద్ర. సోమ్ రావ్, వైస్ చైర్మన్ గుండెన భోజన్న,క్యాషియర్ పొట్టవతి శ్రీనివాస్, రైటర్ యు. ప్రభాకర్ గౌడ్, కమిటీ సభ్యులు కమలాకర్ రెడ్డి,అలకంటి శ్రీనివాస్, పోతగంటి నడిపన్న,సార్ల. లస్మన్న, నేముల భోజన్న,చిలకలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా పోలీసు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నిర్మల్, జనవరి 26 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో, క్యాంపు కార్యాలయం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కూడా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసు అధికారులతో, సిబ్బందితో పోలీసు క్యాలెండర్ను ఆవిష్కరించారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, విధులను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు.

## జిల్లా పోలీసు ముఖ్య కార్యాల యం, ఎస్పీ క్యాంపు కార్యాల యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 26, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదిలా బాద్ జిల్లా పోలీసు ముఖ్య కా ర్యాలయంలో క్యాంపు కార్యాల యం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సిబ్బంది స మక్షంలో త్రివర్ణ పతాకాన్ని ఆ విష్కరించి సిబ్బందికి గణతం త్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఈ 77 వ గణతంత్ర దినోత్స వం సందర్భంగా జిల్లా ప్రజలం దరికీ, పోలీసు సిబ్బందికి గణ తంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ముందుగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటా లకు పూలమాలలతో సత్క రించి, రిజర్వ్ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన గౌరవ వంద నాలు నడుమ త్రివర్ణ పతా కాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ భారతదేశానికి రా జ్యాంగం అమలు సందర్భంగా నిర్వహించుకునే ఈ గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు సం తోష వాతావరణం లో నిర్వ హించుకోవాలని తెలియ జేశా రు. భారతదేశ రాజ్యాంగం అ మలుపరచుకొని 76 సంవత్స రములు పూర్తి చేసుకొని 77వ సంవత్సరంలో అడుగుపెట్టిన వేళ భారతదేశ ఎంతగానో అ భివృద్ధి చెందిందని గుర్తుచేస్తూ, భవిష్యత్తులో మరింత ముం దుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ సి బ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, మి



ఠాయిలు అందజేశారు. దేశం ఒకటిగా నిలవడానికి రాజ్యాం గం ఎంతగానో దోహదపడింద ని, రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించా లని సూచించారు. రాజ్యాంగం లో ఉన్న ఆర్టికల్ ను క్షుణ్ణంగా చదివి నేర్చుకోవాలని తెలిపా రు. పటిష్టమైన రాజ్యాంగం ఉండటం వల్లనే దేశం ఒక్క దా టిపై ఉందనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అద నపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, పోలీసు కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపరిండెం ట్లు సులోచన, సంజీవ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, సిఐలు బి సునీల్ కుమార్, ప్రేమ్ కు మార్, కె నాగరాజు, స్పెషల్ బ్రాంచ్, పోలీసు కార్యాలయం, బిసిఆర్బి, ఐటీ కోర్, ఫింగ ర్ప్రింట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులు మాత్రమే వాహ నాలపై ప్రెస్ అని రాసుకోవాలి

**జిల్లా పౌర సంబంధాల అధికా రి విష్ణువర్ధన్**



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 26, (ప్రజా జ్యోతి):** సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి అధికారికంగా అ క్రిడిటేషన్ కార్డులు పొందిన జ ర్నలిస్టులు మాత్రమే తమ వా హనాలపై 'ప్రెస్' (గ్రా=జుగూ) అ ని రాసుకోవాలని లేదా స్టిక్కర్లు వినియోగించాలని ఇంచార్జి జి ల్లా పౌరసంబంధాల అధికారి విష్ణువర్ధన్ స్పష్టం చేశారు. అక్రి డిటేషన్ లేని వ్యక్తులు లేదా ఇ తర సంస్థలకు చెందిన వారు వాహనాలపై ఇష్టారీతిన 'ప్రెస్' అని రాసుకోవడం మోటారు వాహన చట్టానికి విరుద్ధమని తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శా ఖ కమిషనర్ ప్రియాంక ఆదేశా లు జారీ చేసినట్లు ఆయన వె ల్లడించారు. నిబంధనలు ఉ ల్లంఘిస్తూ అనధికారికంగా 'ప్రె స్' స్టిక్కర్లు వినియోగిస్తున్న వా రిపై చట్టపరమైన చర్యలు తీ సుకుంటామని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో విధి నిర్వహణ లో ఉన్న సమయంలో సంబం ధిత జర్నలిస్టులు ప్రభుత్వం జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డు ను తప్పనిసరిగా వెంట ఉంచు కోవాలని సూచించారు. వాహ నాలపై అనధికారికంగా 'ప్రెస్' స్టిక్కర్లు అతికించుకుని తిరుగు తున్న వారిని గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ప్ర జలు, సంబంధిత వ్యక్తులు స హకరించాలని ఆయన కోరా రు.

## సేంద్రియ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 26, (ప్రజా జ్యోతి):** సేంద్రియ పద్ధతుల ద్వారా ఉ త్పత్తి అయ్యే ఉత్పత్తులను జి ల్లా ప్రజలు వినియోగించేంద కు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించా రు. పట్టణంలోని నాచు రల్స్ కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన చెరకు రసం మిషన్ ప్రా రంభోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజ రైమిషన్ను ప్రారంభించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, 93 మంది రైతుల భాగస్వామ్యం తో నాచురల్స్ నిర్వహించబడ టం జిల్లాకే గర్వకారణం అని అన్నారు. ఇక్కడ సేంద్రియ ప ద్ధతుల్లో వివిధ రకాల ఉత్పత్తు లను తయారు చేసి ప్రాసెసింగ్ చేస్తున్నారని తెలిపారు. ఆరో గ్యానికి ఎంతో ఉపయోగపడే నాణ్యమైన ఉత్పత్తులు అందు బాటులో ఉన్నాయని చెప్పా రు. ప్రతిరోజూ ఇక్కడ అమ్మకా లు కూడా బాగా జరుగుతున్నా యని నిర్వాహకులు తెలిపిన ట్లు పేర్కొన్నారు. గత జిల్లా కలె క్టర్ దివ్య దేవరాజన్ చొరవతో నాచురల్స్ ప్రారంభం కావడం అభినందనీయమని తెలిపా రు. రైతులు ఇంకా ముందుకు వెళ్లాలని, మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. రైతులకు అవసరమైన సహా యాన్ని ప్రభుత్వం అందించేం దుకు సిద్ధంగా ఉందని తెలిపా రు. రైతులతోనే సమాజం బల పడుతుందని, వారి అభివృద్ధే సమగ్ర అభివృద్ధికి మార్గమని పేర్కొన్నారు. హార్టికల్చర్ శాఖ ద్వారా స్ప్రింకలర్లను అందించా మని, భవిష్యత్తులో ఏ సహా యమైన అవసరమైతే అందిం చేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. నాచురల్స్ లో నేడు ప్రారంభించిన సేంద్రి య చెరకు రసం ఎంతో ఆరోగ్య కరమైనదని, జిల్లా ప్రజలు త ప్పకుండా ఇక్కడికి వచ్చి రుచి చూసి రైతులను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్య వసాయ శాఖ అధికారి శ్రీధర్, నాచురల్స్ నిర్వాహకులు, రై తులు, అధికారులు తదితర లు పాల్గొన్నారు.





## మస్కాపూర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**విద్యార్థులకు బసెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 300కు పైగా బహుమతుల పంపిణీ**

**ఖానాపూర్ జనవరి 26 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని ప్రభుత్వ మస్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 26 జనవరి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడా ఆటల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బసెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 300కు పైగావిద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. బసెట్టి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని పలువురు ప్రశంసించారుఈ కార్యక్రమంలో బసెట్టి పౌండేషన్ చైర్మన్ బసెట్టి నర్సయ్య గ్రామ సర్పంచ్ దొనికేని లక్ష్మి దయానంద్ న్యాయవాది బసెట్టి శివ ఉప సర్పంచ్ వెంకటేష్ ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ ఉపాధ్యాయులు నరేందర్ వెన్నం అంజయ్య వార్డ్ సభ్యులు రాజేందర్ ఉషన్న తదితరులు పాల్గొన్నారు

## ఝురిపునగూడ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అదిలాబాద్ టౌన్ జనవరి 26 ( ప్రజా జ్యోతి ):** తలమడుగు మండలం ఝురిపునగూడలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు గా సర్పంచ్ పెందురు హనుమంతరావు ఉప సర్పంచ్ శంకర్, మండల ఆదివాసి నాయకుడు జ్ఞానేశ్వర్ , గ్రామ పటేల్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సరస్వతి చేతుల మీదుగా జాతీయ గీతాన్ని ఆలకించి జెండా ఆవిష్కరణ చేశారు. పాఠశాలలో పెద్దల సమక్షంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బహుమతుల దినోత్సవం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ (గ్రణ) రాథోడ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు ఈ బహుమతులను అందజేస్తూ వారిని అభినందించారు. పాఠశాల తరపున ఉపాధ్యాయులు నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ఉప సర్పంచ్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## సామాజిక సేవలకు గుర్తింపుగా అవార్డు



**అదిలాబాద్ టౌన్ / జనవరి 26 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ పట్టణంలో గత కొన్ని నెలలుగా సంగేమ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న ఉత్తమ సామాజిక సేవలకు గాను న్యాయవాది సుధీర్ కుమార్ సంగెం కు సోమవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు , అదనపు కలెక్టర్ శ్యామల దేవి , జిల్లా పోలీస్ అధికారి అఖిల్ మహాజన్ గార్ల చేతుల మీదుగా 2026 సంవత్సరం కుగాను ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంగేమ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ కుమార్ సంగేమ్ మాట్లాడుతూ అవార్డు రావడం సంతోషమని, ప్రతి ఆదివారం ఇంకా అన్నదానాన్ని కొనసాగిస్తానని, సామజిక సేవకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## టిఎన్జీవో సంఘ భవనంలో 77 వ గణతంత్ర దినోత్స వేడుకలు

**నిర్మల్, జనవరి 26 ( ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో టిఎన్జీవో సంఘ భవనంలో 77 వ గణతంత్ర దినోత్స వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. అధ్యక్షులు వెలువల ప్రభాకర్ జాతీయ పతాకవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మన భారతదేశ స్వాతంత్రం పొందిన తర్వాత అందరికి సమాన హక్కులు కల్పించి ఓటు హక్కు కల్పించి సామాన్య మానవుడు రాజ్యాధికారం చేపట్టే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. ఆ రాజ్యాంగాన్ని మొట్టమొదట 26-1-1950 న అమలులోనికి రావడం జరిగింది నేటికి 77 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియడం జరిగింది. నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరు తమ వంతు కృషి



చేయవలసిందిగా కోరడమైనది.ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శి కుడాల రవికుమార్,అసోసియేట్ అధ్యక్షులు ఎం జగదీశ్వర్ ,ఉపాధ్యక్షులు వెంకటరమణ ,నవీన్ కుమార్, జైంట్ సెక్రెటరీ ఎస్ మోహన్ రెడ్డి, ఎం గంగాధర్, ఆనంద్, జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమంతరావు, ఫారెస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్ సత్యనారాయణ గౌడ్ ,దీపక్ సంపత్, మంజూర్, రమేష్ నర్సారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తుల అరెస్టు

బోథ్ మండల కేంద్రంలోని కౌటగ్రామంలో పత్తి చేనుల్లో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయనే ఫిర్యాదుల మేరకు బోథ్ పోలీస్ శాఖ దర్యాప్తు చేపట్టినట్లుగా సీఐ, డి గురు స్వామి సోమవారం పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈనెల 25న ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు గ్యాంగ్గా ఏర్పడి పగటిపూట రెక్కీ నిర్వహించి రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. అరెస్టు అయిన వారిలో నిందితులుగా సుంకరి చిలకయ్య, నాసిర్, మామిడి శ్రీనివాస్, అశోక్, రాజారాప దత్తు, షాపిలు కాగా, వీరితో పాటు దొంగ సరుకును కొనుగోలు చేసిన అల్లం చెందర్ ను కూడా అరెస్టు చేసినట్లుగా పేర్కొన్నారు. దొంగతనం చేయడంతో పాటు, ఒక చేనులోని సోలార్ ప్యానెల్, బ్యాటరీలను కూడా చోరీ చేసినట్లు వెల్లడైంది. దొంగిలించిన పత్తిని అల్లం చెందర్కు విక్రయించగా, అతడు అవి దొంగ పత్తి అని తెలిసినా తన బొలెరో మ్యాక్స్ వాహనం ద్వారా తరలించి విక్రయించినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 30 కిలోల దొంగిలించిన పత్తి, దొంగతనాల ద్వారా వచ్చిన నగదు రూ.9,600, బొలెరో మ్యాక్స్ వాహనం, సోలార్ ప్యానెల్, బ్యాటరీలను స్వాధీనం చేసుకుని, మొత్తం 7 గురు నిందితులను రిమాండ్కు తరలించినట్లు బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. గురుస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.



## ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న అసిస్టెంట్ ప్రొఫెసర్

**నిర్మల్, జనవరి26 (ప్రజాజ్యోతి) :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల్లో విశేష సేవలందించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అరే రాజు కు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందజేశారు. కలెక్టర్ చేతుల మీదుగా తీసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్న అరే రాజు.బైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, దేశభక్తి, సేవాభావం పెంపొందించడంలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ ఈ పురస్కారం అందజేశారు. గ్రామీణ అభివృద్ధి, పరిశుభ్రత, అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ విద్యార్థులకు ఆదర్శంగా నిలిచినందుకు అధికారుల ప్రశంసలు దక్కాయి.ఈ సందర్భంగా బైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అసిస్టెంట్ ప్రొఫెసర్ అరే రాజును అభినందిస్తూ ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ పురస్కారం కళాశాలకే గర్వకారణమని పేర్కొన్నారు.





## ఉత్తమ పోలీస్ ఉద్యోగిగా గుగులావత్ చందర్ నాయక్

**జిల్లా కలెక్టర్,ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం**

**ఖానాపూర్ జనవరి 26 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గుగులావత్ చందర్ నాయక్ ఉత్తమ పోలీస్ ఉద్యోగ ప్రశంస పత్రాన్ని పొందారు నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల చేతుల మీదుగా ఉత్తమఉద్యోగిగా ప్రశంస పత్రం అందుకున్నరు ఈ సందర్భంగా ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ తో పాటు సర్కిల్ పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు అభినందించారి

## నియోజకవర్గ అభివృద్ధినా లక్ష్యం

**ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**



**లోకేశ్వరం జనవరి 26( ప్రజా జ్యోతి) :** ముధోల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా ముందున్న ప్రథమ లక్ష్యమని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు సోమవారం రోజు లోకేశ్వర్ మండలంలోని గుడిసెరా వాస్తాపూర్ గ్రామాలలో అంగన్వాడి సెంటర్ పాఠశాల ప్రహరీ కూడా నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 30 లక్షలు అంగన్వాడి సెంటర్ కు పది లక్షల చొప్పున నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు మాజీ పీఏస్ చైర్మన్ చిన్నారావు మాజీ సర్పంచ్ సాయన్న లోకేశ్వర్ మాజీ ఎంపిటిసి సాగర్ రావు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఈవో కు ఉత్తమ అవార్డు

**బాసర జనవరి 26 ప్రజా జ్యోతి :** బాసర మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో విధులు నిర్వహిస్తున్న ఈవో ప్రసాద్ గౌడ్ నిర్మల్ కలెక్టర్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అధికారి అవార్డు అందించారు దీంతో బాసరలోని నాయకులు ప్రజలు ఈవో ప్రసాద్ గౌడ్ కు అభినందనలు తెలిపారు



# నేరడిగొండ మండల పాఠశాలల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**విద్యార్థులకు బహుమతులు అందజేసిన చేయూత ఫౌండేషన్**



**నేరడిగొండ జనవరి 26( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మరియు కుమారి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చేయుత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో విద్యాప్రేరణను పెంపొందించాలనే ఉద్దేశంతో స్వచ్ఛందము గా బహుమతులు అందజేస్తున్నట్లు డా యన్ టి రమణ చెర్మన్ (చేయూత ఫౌండేషన్) ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పెన్స్, ఇతర స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ, "రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు బాధ్యతలను గుర్తుచేసే రోజే గణతంత్ర దినోత్సవం. విద్యే దేశ భవిష్యత్తుకు పునాది. అని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడం మా బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి – లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మధుసూదన్ రెడ్డి, పాఠశాల చైర్మన్ కీర్తి గౌడ్, ఉపాధ్యాయులు,గంగ సింగ్. వెంకటరమణ, వార్డు సభ్యులు, వి. సాయికిరణ్,జి. సంతోష్, సంబు, టీ. బ్రమ్మం,గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని చేయూత ఫౌండేషన్ సేవలను అభినందించరు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా




**బాసర జనవరి 26 ,,ప్రజా జ్యోతి :** బాసర మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది బాసర మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలలో అధికారులు నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మరియు అధికారులు బాసర వీధుల గుండా ర్యాలీ నిర్వహించి పలు జాతీయ గేయాలను ఆలపిస్తూ ర్యాలీ నిర్వహించారు అనంతరం జెండా ఆవిష్కరించి మిఠాయిలను పంచారు

# లక్ష్మణ చాంద నూతన ప్రెస్ క్లబ్ భవనాన్ని ప్రారంభించిన తహసిల్దార్ సరిత

**లక్ష్మణ చాంద, జనవరి 26 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో సోమవారం రోజున లక్ష్మణ చాంద నూతన ప్రెస్ క్లబ్ భవనాన్ని తహసిల్దార్ సరిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాథోడ్ రాద, గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, నాయకులు మాజీ సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి, నాయకులు అడ్వాల రమేష్, కేశం రమేష్, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, ఉప సర్పంచ్ లక్కల వర్ష రవి, గుడ్ల రంజిత్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జడ్డి మహేష్, గౌరవ అధ్యక్షులు గుడిసె రాజేందర్, కోశాధికారి మెట్టు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గుజ్జారి ఈశ్వర్, గౌరవ సలహాదారులు కే. వెంకటేశ్వరరాజు, కార్యవర్గ సభ్యులు జి.గంగాధర్, పి. నరేష్, రాజేంద్రప్రసాద్, టి. ముత్యం, యం.శేఖర్, కే.రాజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మణ చాంద ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**లక్ష్మణ చాంద, జనవరి 26 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో సోమవారం రోజున లక్ష్మణ చాంద ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జడ్డి శ్రీనివాస్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి అందరికీ 77వ భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జడ్డి మహేష్, గౌరవ అధ్యక్షులు గుడిసే రాజేందర్, కోశాధికారి మెట్టు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గుజ్జారి ఈశ్వర్, గౌరవ సలహాదారులు కే. వెంకటేశ్వరరాజు, కార్యవర్గ సభ్యులు జి.గంగాధర్, పి. నరేష్, రాజేంద్రప్రసాద్,టి ముత్యం,యం.శేఖర్, కే.రాజా గౌడ్ ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాల అందజేత

**బోథ్, జనవరి 26 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను పలువురు ఉద్యోగులు గణతంత్ర వేడుకల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. అందుకున్న వారిలో బోథ్ ఎంపీడీవో ఎల్ రమేష్, 108 పైలెట్ దాసరి గంగయ్య , సంతోష్, ఏ ఈ ఓ శ్యాంసుందర్ రెడ్డి, తదితర ఉద్యోగులు ఉన్నారు.

# మహిమాన్వితం భీష్మ చరితం



**మమడ జనవరి 27( ప్రజా జ్యోతి):** మహాభారత యుద్ధం జరిగింది దక్షిణాయనంలో. ఉత్తరాయణంలో మరణించిన వారికి ఉత్తమ గతులు ప్రాప్తిస్తాయని శాస్త్రవచనం. అందువల్ల దక్షిణాయనంలో శరతల్పగతుడైన భీష్ముడు ఇచ్ఛామరణ వరప్రసాదుడు. కాబట్టి, ఉత్తరాయణం ప్రవేశించే వరకు 58 రోజులు వేచి చూసి మాఘ శుక్ల అష్టమి నాడు యోగ విశేషంతో సమాధిలోకి వెళ్లాడు. శ్రీకృష్ణుడి అనుగ్రహంతో దేహ త్యాగం చేసి పరలోక గతుడై తన పూర్వరూపమైన వసువులలో కలిసి పోయాడు. అందుకే దీనికి భీష్మాష్టమి అనే పేరు వచ్చింది. ఈ భీష్మాష్టమి సందర్భంగా పొన్కల్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భీష్మ పితామహుని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ , సెక్రటరీ పుట్టి రవి, యూత్ ప్రెసిడెంట్ చిట్యాల ప్రవీణ్, సభ్యులు శివ, లక్ష్మణ్, ఎర్రోళ్ల రెడ్డి రమేష్, గంగన్న, సాయిరాం,శంకర్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రనగర్ పాఠశాల కు ఫ్యాన్ లు బహుకరించిన స్వీపర్ మేసుపోసమ్మ ఉదారత

**ఖానాపూర్ జనవరి 26 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ పట్టణంలోని ఇంద్రానగర్ ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన సామూహికంగా విద్యార్థుల సౌకర్యార్థం కోసం స్వీపర్ సొంత ఖర్చులతో ఫ్యాన్లు సమకూర్చడం గమనార్హం. ఇదే పాఠశాలలో యేసు పోచమ్మ తాత్కాలిక స్వీపర్గా గత కొంతకాలంగా పనిచేస్తుంది గత సంవత్సరం వేసవి తాపాన్ని గమనించిన స్విపర్ వేసవి కాలానికి ముందే అంగన్వాడీ వాడి కేంద్రానికి ఫ్యాన్లు తన జమ వేసుకున్న డబ్బులు నుంచి సమకూర్చారు ఈ మేరకు స్లీపర్ ఏసు లక్ష్మిని కాలనీవాసులు అంగన్వాడి సిబ్బంది తదితరులు అభినందించారు ఈ కార్యక్రమంలో మేష సతీష్ కాంగ్రెస్ నాయకులు నేత శ్యామ్ అంగన్వాడి టీచర్ ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు



# జిల్లాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆదిలాబాద్ లో జాతీయ పతా కాన్ని ఆవిష్కరించిన జిల్లా కలె క్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 26, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగా యి. సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రభుత్వ కార్యాలయాలు వివిధ పార్టీల, సంఘా ల కార్యాలయాలు వద్ద త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. సోమవారం ఉదయం 77వ గ ణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా జా తీయ పతాకాన్ని ఆవిష్కరిం చి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా దేశభక్తి ఉట్టిపడేలా జరిగిన ఈ వేడుకలకు జిల్లా ప్రజలు, అధికారులు, విద్యార్థులు పెద్ద ఎ త్తున హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దే శించి ప్రసంగించారు. జిల్లా అ భివృద్ధి, సంక్షేమ పథకాల అ మలులో జిల్లా యంత్రాంగం సాధించిన ప్రగతిని ఆయన త న సందేశంలో వివరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభు త్వ శాఖల పనితీరును, సాధిం చిన విజయాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన శకటాల ప్రద ర్శన ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం పాఠ శాల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గేయాలు, సాంస్కృతిక నృత్య రూపకాలు అలరించా యి. ఈ కార్యక్రమంలో భాగం గా, జిల్లాలో అంకితభావంతో విధులు నిర్వహించి, విశిష్ట సేవలు అందించిన వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు, ఆరోగ్య పాఠశాల స్టూడెంట్ ఛాంపియ న్లకు, ఇతరులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు, ఎస్పీ అఖిల్ మహాజన్ లతో కలిసి కలెక్టర్ ప్రశంసా పత్రాల ను అందజేసి అభినందించా రు. అనంతరం స్టాల్ లను సందర్శించి, పలువురు రైతులకు వ్యవసాయ ఉపకరణాలు అందించారు. ఈ వేడుకలో అదన పు కలెక్టర్లు శ్యామలాదేవి, రా జేశ్వర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, వి ద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ డీసీసీ కార్యాల యంలో**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో డీసీసీ కార్యాలయం లో



గణ తంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ త్రి వర్ణ పతాకా న్ని ఎగురవేశారు. ఈ కార్యక్ర మంలో ఆయన తో పాటు మా జీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గం ద్రత్ సుజాత, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజి ద్ ఖాన్, తెలంగాణ కిసాన్ కాం గ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డీ సీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ దామో దర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు అంబకంటి అశోక్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షు లు గుడిపెల్లి నగేష్, కాంగ్రెస్ పా ర్టీ నాయకులు, కార్యకర్తలు పా ల్గొన్నారు.

**బిజెపి కార్యాలయంలో.....**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న జిల్లా బిజెపికార్యాలయం లో అధ్యక్షుడు బ్రహ్మానంద్ పా ర్టి నాయకులతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. పలువురు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో.....**

జిల్లా కేంద్రంలోని కైలాస నగర్ లో ఉన్న టిఆర్ఎస్ పార్టీ కా ర్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి జోగు రామన్న త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశా రు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రే మేందర్ తో పాటు వైస్ చైర్మన్ పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# లక్ష్మణ చాంద గ్రామ పంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**లక్ష్మణ చాంద, జనవరి 26 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు జాతీయ పతాకాన్ని ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, నాయకులు అద్వాల రమేష్, మాజీ సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, ఉప సర్పంచ్ లక్కల వర్ధ రవి, వార్డు మెంబర్లు గుడ్ల సంధ్య రంజిత్, శ్రీనివాస్, కార్యదర్శి సుధాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది అక్బర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ లో భారీగా చేరికలు

**కండువాలు కప్పి పార్టీలోకి ఆ హ్వానించిన జాన్సన్ నాయక్**

**కడెం, జనవరి 26, (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ ని యోజకవర్గం కడెం మండలం లోని వివిధ పార్టీల నాయకు లు, కార్యకర్తలు బిఆర్ఎస్ పా ర్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నా యక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కడెం, మండ లం, లింగాపూర్ గ్రామానికి చెం దిన బీజేపీ సీనియర్ నాయకు లు సుతారి శంకర్, నల్వాల మునిరెడ్డి, బొమ్మివేని రాజన్న, నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జాన్స న్ నాయక్ మాట్లాడుతూ, బీ ఆర్ ఎస్ పార్టీ అధినేత, తెలం గాణ తొలి ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు నాయ కత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని వివరించా రు.కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ఎలా అభివృద్ధి చెందిందో, సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితా ల్లో వచ్చిన మార్పులను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుత తెలంగాణ పరిస్థితిని అప్పటి తెలంగాణతో పోల్చి వివరిస్తూ, రాష్ట్రాభివృద్ధికి బీ ఆర్ఎస్ పార్టీనే సరైన ప్రత్యా మ్నాయమని తెలిపారు. రా బోయ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కార్యక ర్తలను, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నా యకులు, కార్యకర్తలు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నిర్మల్ , జనవరి 26 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నిర్మల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రసం. శ్రీధర్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి అందరికీ 77వ భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్, ఉర్దూ, హిందీ మీడియా సభ్యులు పాల్గొన్నారు.



# బోథ్‌లో జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక సంబరాలు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 26, (ప్రజా జ్యోతి):** బోథ్‌లో ఈ నెల 28 నుంచి 30 వరకు నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక కా ర్యక్రమాలకు సంబంధించి ప్రేర ణ పోస్టర్, లోగోను సోమవా రం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జి ల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభా కర్ రావు తో కలిసి ఆవిష్కరించారు. సోమవారం జిల్లా పోలీ స్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ప్రత్యేక స్పాన్సర్‌షిప్‌తో బోథ్ సాంఘిక సంక్షేమ బాలికల పా ఠశాలలో ఈ పోటీలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ ను వెలికితీయడానికి ఇలాంటి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమా లు ఎంతో ఉపయోగ పడతా యని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, అదనపు కలెక్టర్లు శ్యా మలాదేవి, రాజేశ్వర్ పాల్గొన్నారు. ఆర్డీఓ స్రవంతి, జిల్లా పర్యా టక శాఖ అధికారి రవి కుమా ర్, సంక్షేమ శాఖల అధికారులు మిల్కా, రాజలింగం, సునీత, ఈడి మనోహర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.